# తెలంగాణ కెరటం

TELANGANA KERATAM

తెలుగు దిన పత్రిక

TELUGU DAILY

కామారెడ్డి | బుధవారం, | పేజీలు: 8
సంపుటి: 2 సంచిక: 249 | జూలై 10 , 2024 | వెల:రూ.3/-

PUBLISHED FROM HYDERABAD, NALGONDA, KARIMNAGAR, WARANGAL, KHAMMAM, VIJAYAWADA, VISHAKHAPATNAM, TIRUPATI


## గులాబీ కలిసొస్తున్న కాలం




- కేసీఆర్‌కు మంచి రోజులు వస్తున్నట్లే కనిపిస్తున్నాయి.
- కేసీఆర్‌కు కష్ట సమయంలో చంద్రబాబు అనుకోకుండా ఇచ్చిన తెలంగాణలో రీ ఎంట్రీ సానుకూలంగా మారనుందన్న కామెంట్స్
- అనుకోకుండానో, కావాలనో టీడీపీ అధినేత చంద్రబాబు తిరిగి తెలంగాణలో పార్టీని బలోపేతం చేయాలని భావించడం కొంత కలసి వచ్చే అంశంగానే చూస్తున్నారు.

హైదరాబాద్

బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కు మంచి రోజులు వస్తున్నట్లే కనిపిస్తున్నాయి. కేసీఆర్‌కు కష్ట సమయంలో చంద్రబాబు అనుకోకుండా ఇచ్చిన తెలంగాణలో రీ ఎంట్రీ సానుకూలంగా మారనుందన్న కామెంట్స్ వినపడుతున్నాయి. ఇప్పటి వరకూ కేసీఆర్ కు కొంత వ్యతిరేకత తెలంగాణలో కనిపిస్తుందన్న విశ్లేషణలు వెలువడుతున్న నేపథ్యంలో అనుకోకుండానో, కావాలనో టీడీపీ అధినేత చంద్రబాబు తిరిగి తెలంగాణలో పార్టీని బలోపేతం చేయాలని భావించడం కొంత కలసి వచ్చే అంశంగానే చూస్తున్నారు. ఇప్పటి వరకూ కొంత వ్యతిరేకత ఉన్న తెలంగాణ ప్రజల్లో మళ్లీ ఏకం కావడానికి చంద్రబాబు ఎంట్రీ దోహదపడుతుందనడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు రెండు తెలుగు రాష్ట్రాలు విడిపోయినప్పటికీ ఆంధ్రప్రదేశ్ నేతలను తమ లీడర్లుగా చూసేందుకు తెలంగాణ ప్రజలు ఇష్టపడరు. అది చంద్రబాబు అయినా.. జగన్ అయినా సరే..



### చిన్న పిల్లలు చనిపోతున్నారు.. దాన్ని తీవ్రంగా ఖండిస్తున్నా

- గత 40-50 సంవత్సరాల నుంచి భారతదేశం ఈ క్రూరత్వాన్ని ఎదుర్కొంటోంది
- ఉగ్రవాదం అనేది ఎంతో భయంకరమైంది
- యుద్ధమైనా, ఘర్షణలైనా, ఉగ్రదాడులైనా.. మానవత్వంపై విశ్వాసం ఉన్న ప్రతి ఒక్కరికి ప్రాణనష్టం జరిగినప్పుడు ఎంతో బాధ కలుగుతుంది
- అమాయక పిల్లలు చనిపోవడం చూస్తే గుండె తరుక్కుపోతుంది..
- ఆ బాధ మాటల్లో వర్ణించలేనిది
- శాంతి పునరుద్ధరణ కోసం అన్ని విధాల సహకరించేందుకు భారత్ సిద్ధంగా ఉంది

## హామీలను ఎప్పటి నుంచి అమలు చేస్తారో చెప్పాలి




- కాంగ్రెస్ పార్టీ అమలు చేయలేని ఎన్నో హామీలు ఇచ్చిందని విమర్శ
- రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రతి మహిళకు రూ.20 వేలు బాకీ పడింది
- కల్యాణలక్ష్మి, వృద్ధులకు పెన్షన్ వంటి హామీలను అమలు చేయలేదన్న కేంద్రమంత్రి
- ఆర్ఆర్ ట్యాక్స్ విధించి రాహుల్ గాంధీ పర్యటనలకు ఖర్చు చేస్తున్నారని ఆరోపణ
- తెలంగాణలో ఆర్ఆర్ ట్యాక్స్ విధించి... రాహుల్ గాంధీ పర్యటనల కోసం ఆ పన్నులు ఉపయోగిస్తున్నారు

హైదరాబాద్

అధికారంలోకి వచ్చాక మహిళలకు ప్రతి నెల రూ.2,500 ఇస్తామని కాంగ్రెస్ చెప్పిందని, ఈ లెక్కన రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రతి మహిళకు రూ.20 వేలు బాకీ పడ్డారని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అన్నారు. హైదరాబాద్‌లోని ధర్నా చౌక్ వద్ద బీజేపీ మహిళా మోర్చా ఆధ్వర్యంలో నిర్వహించిన ధర్నాలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ అమలు చేయలేని ఎన్నో హామీలు ఇచ్చిందని విమర్శించారు. వృద్ధులకు .



## ఆ ఉత్పత్తుల విక్రయాలను నిలిపేశాం

- సుప్రీంకోర్టులో 'పతంజలి' అఫిడవిట్
- లైసెన్స్ రద్దయిన 14 రకాల ఉత్పత్తుల విక్రయాలను నిలిపివేశాం
- ఆయా ఉత్పత్తులను వెనక్కి తీసుకోవాలని దేశవ్యాప్తంగా ఉన్న తమ ఫ్రాంచైజీ స్టోర్లకు సూచించాం
- ప్రకటనలను ఉపసంహరించుకోవాలని మీడియా సంస్థలకు సమాచారం ఇచ్చాం
- పతంజలి సంస్థ తప్పుదోవ పట్టించేలా వాణిజ్య ప్రకటనలు ఇచ్చినట్లు నిర్ధరణ కావడంతో ఆ సంస్థపై చర్యలు



## సోకాల్డ్ మేధావులెక్కడ?

- డీఎస్సీ అభ్యర్థుల అరెస్టులు, అక్రమ కేసులపై కేటీఆర్ ఆగ్రహం
- అధికారంలోకి రాగానే మెగా డీఎస్సీ అని చెప్పి ఇప్పుడు వారిని దగా చేస్తారా?
- తొలి కేబినెట్‌లోనే 25 వేల పోస్టులతో మెగా డీఎస్సీ అని ఇచ్చిన మాట తొమ్మిది నెలలు కావస్తోన్న ఏమైంది
- లక్షలాది మంది డీఎస్సీ అభ్యర్థుల ఆక్రందన కాంగ్రెస్ సర్కారుకు వినపడటం లేదా
- నిరుద్యోగులను రెచ్చగొట్టి మీరు కొలువుదీరితే సరిపోతుందా? యువతకు కొలువులు అక్కర్లేదా ?

హైదరాబాద్

డీఎస్సీ వాయిదా వేయాలంటూ, పోస్టులు పెంచాలని డిమాండ్ చేస్తూ ఉస్మానియా యూనివర్సిటీలో ఆందోళన చేస్తున్న అభ్యర్థులపై అక్రమ కేసులు, నిర్బంధం, అరెస్ట్ చేయటాన్ని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రంగా ఖండించారు. అధికారంలోకి రాగానే మెగా డీఎస్సీ అని చెప్పి ఇప్పుడు వారిని దగా చేస్తారా? అని

# ఇక ప్రాజెక్ట్ పనులు ఆలస్యం కాకూడదు

- కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుపై కీలక ఆదేశాలు
- ప్రతి నెల ప్రాజెక్ట్ పనులను సమీక్షిస్తానని స్పష్టం
- డిసెంబర్ 2025లోగా కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ పూర్తి చేయాల్సిందేనని
- కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్‌పై సీఎం రేవంత్ రెడ్డి కీలక ఆదేశాలు
- కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని సూచన
- క్షేత్రస్థాయిలో పరిశీలించి యాక్షన్ ప్లాన్‌ను రూపొందించాలన్న రేవంత్ రెడ్డి

మహబూబ్‌నగర్

కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్‌పై అధికారులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక ఆదేశాలు జారీ చేశారు. మహబూబ్ నగర్ కలెక్టరేట్‌లో ఆయన అధికారులు, ప్రజా ప్రతినిధులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని సూచించారు. క్షేత్రస్థాయిలో పరిశీలించి యాక్షన్ ప్లాన్‌ను రూపొందించాలన్నారు.





## నెల రోజుల పాలనపై ఫైర్

- మోదీకి సంధించిన '10 అంశాలు'
- మోదీ పాలనపై ప్రధాన ప్రతిపక్షం కాంగ్రెస్ పార్టీ మండిపాటు
- రైలు ప్రమాదం, నీట్ పేపర్ లీక్, జమ్మూ కశ్మీర్‌లో ఉగ్రవాద దాడులు.. ఇలా పలు అంశాలు ప్రస్తవన



## మహమ్మద్ సిరాజ్‌కు హైదరాబాద్‌లో ఇంటి స్థలం, ప్రభుత్వ ఉద్యోగం

- ముఖ్యమంత్రిని మర్యాదపూర్వకంగా కలిసిన సిరాజ్
- హైదరాబాద్ పరిసరాల్లో ఇంటి స్థలం గుర్తించాలని ఆదేశాలు
- టీ ప్రపంచకప్ సాధించిన టీమ్‌లో సిరాజ్

హైదరాబాద్

భారత క్రికెటర్ మహమ్మద్ సిరాజ్‌కు హైదరాబాద్ నగరంలో ఇంటి స్థలం, ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్ణయించారు. ఈ మేరకు అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. సీఎం రేవంత్ రెడ్డిని సిరాజ్ ఈ రోజు మర్యాదపూర్వకంగా కలిసిన విషయం తెలిసిందే. ఆ తర్వాత ముఖ్యమంత్రి అధికారులతో సమీక్ష జరిపారు. ఈ సందర్భంగా క్రికెటర్‌కు ఇంటి స్థలంపై ఆదేశాలు జారీ చేశారు. హైదరాబాద్ పరిసరాల్లో ఇంటి స్థలం గుర్తించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.



## నేనొక్కడినే చేస్తానని చెప్పడం లేదు... కాంగ్రెస్ నేతల సహకారం తీసుకుంటాను!

- కేంద్రమంత్రి బండి సంజయ్
- రాజకీయ విమర్శలు చేసుకునే సమయం కాదన్న బండి సంజయ్
- రాష్ట్రమైనా, కేంద్రమైనా అభివృద్ధి గురించే ఆలోచించాలని సూచన
- కొండగట్టును, వేములవాడను కచ్చితంగా అభివృద్ధి చేస్తానని హామీ
- అందరం కలిసి ఉందాం.. కలిసే ముందుకు సాగుదామని సూచన

# విద్యార్థులు అన్ని రంగాలలో రాణించాలి.

- నూతన భవన నిర్మాణానికి కృషి చేస్తా.
- ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి.




తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (జూలై 9): ప్రభుత్వ కళాశాలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులు అన్ని రంగాలలో రాణించాలని స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు .ఈ సందర్భంగా విద్యార్థులకు ప్రభుత్వం ఉచితంగా అందజేసిన పాఠ్యపుస్తకాలను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి మాట్లాడుతూ రాబోయే రోజులలో కళాశాలకు నూతన భవనాన్ని మంజూరు చేసి నిర్మిస్తామని హామీ ఇచ్చారు. తెలంగాణ రాష్ట్రంలో ఇటీవల ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం విద్యారంగానికి పెద్దపీట వేయడంతో పాటు ప్రభుత్వ కళాశాలలో పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులను ప్రోత్సహించేందుకు ఉచిత పుస్తకాలతో పాటు అనేక సౌకర్యాలను కల్పిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసించిన ఎందరో విద్యార్థులు నేడు ఉన్నత శిఖరాలకు చేరుకొని రాజకీయ, ఉద్యోగ, రంగాలలో రాణిస్తున్నారని వారిని ఆదర్శంగా తీసుకొని విద్యను కొనసాగించాలని కోరారు. పాఠశాల, కళాశాల విద్యపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేకంగా దృష్టి సారించడం జరిగిందని, ప్రత్యేకంగా సమీక్ష సమావేశాలను ఏర్పాటు చేసి రాబోయే బడ్జెట్ సమావేశాలలో నిధులను మంజూరు చేయడం జరుగుతుందని అన్నారు. సుదూర ప్రాంతాల నుంచి వచ్చే పేద విద్యార్థుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని కళాశాలలో ప్రత్యేక ఏర్పాట్లు చేయడం జరుగుతుందని, ఉపాధ్యాయులు విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపాల్ అనసూయ , ఇంటర్మీడియట్ నోడల్ అధికారి వెంకటరమణ, సీనియర్ ఆధ్యాపకులు బగవేణి నరసింహులు, కౌన్సిలర్లు కొత్త శ్రీనివాసులు, రాజు నిజాం తో పాటు ఆధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి కి శు భాకాంక్షలు తెలిపిన వెంకట్రాజ్యం



తెలంగాణ కెరటం స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ప్రతినిధి జూలై 9: హైదరాబాద్ బేగంపేట విమానాశ్రయం లో నారా చంద్రబాబు నాయుడు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా నాలుగో సారి ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం తొలిసారిగా హైదరాబాద్ కు వస్తున్న సందర్భంగా బేగంపేట ఎయిర్పోర్ట్ లో విఐపి లాంజీలో బోకే ఇస్తూ అభినందనలు తెలుపుతూ స్వాతం పలికిన ముంజ వెంకట రాజ్యం గౌడ్.

# బాలసదనం చిన్నారులతో తమ సంతోషాలను జరుపుకొని వారికి ఆనందాన్ని అందించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్





తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూలై 9: దాతలకు పిలుపునిచ్చారు. మంగళవారం జిల్లా కలెక్టర్ జిల్లా కేంద్రంలో గల బాలసదనమును ఆకస్మికంగా సందర్శించి బాలసదనంలోని అన్ని గదులను, బాలసదనం ఆవరణను పరిశీలించారు, బాలికలతో మాట్లాడి వారికి కల్పించిన వసతులు ఇస్తున్న ఆహారం, చదువుకోవడానికి కల్పించిన అవకాశాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వర్షాకాలంలో అపరిశుభ్రత వాతావరణంతో వ్యాధులు ప్రబలే అవకాశమున్నందున పరిసరాలను ఎప్పుడు శుభ్రం చేస్తూ బాలసదనం మొత్తం క్లీన్ గా ఉంచాలని అన్నారు. విద్యుత్ సమస్య లేకుండా చూడాలని అన్ని ఫ్యానులు పనిచేసేలా రిపేర్ చేయాలని ఆదేశించారు. విద్యార్థుల మరియు ఉద్యోగుల అటెండెన్స్ రిజిస్టర్ ను పరిశీలించి చాలా రోజుల నుండి విధులకు హాజరుకాని అవుట్సోర్సింగ్ అటెండర్ హేమలతను విధుల నుంచి తొలగించాలని, నిరంతరం సీసీ కెమెరా పనిచేయాలని, బాలసదనం సిబ్బంది విధులను సక్రమంగా నిర్వహించాలని, నైట్ వాచ్మెన్ కచ్చితంగా సాయంత్రం 4 గంటల నుంచి ఉదయం 9 గంటల వరకు బాలసదనంలోనే ఉండాలని, నిర్దేశించిన మెనూ ప్రకారం ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం భోజనం, సాయంత్రం స్నాక్స్ మరియు రాత్రి భోజనం ఫ్రెష్ గా అందించాలని బాలసదనం సూపరింటెండెంట్ సంగమేశ్వరి ని ఆదేశించారు. రీడింగ్ రూమ్ ను పరిశీలించి చిన్నారులు చదువుకునేందుకు దీన్ని కచ్చితంగా ఉపయోగించాలని అన్నారు. కుట్టు శిక్షణ నేర్పేందుకు ప్రత్యేక సిబ్బంది ఉన్నందున బాలికలకు కుట్టు శిక్షణ ఇప్పించాలని, చదువుతోపాటు పిల్లలకు ఆటలు ఆడించాలని, అప్పుడప్పుడు పార్కులకు లేదా ఇతర విహారయాత్రలకు తీసుకెళ్లాలని అన్నారు. చైల్డ్ లైన్ టోల్ ఫ్రీ నెంబర్ 1098కు వచ్చే అన్ని కాల్స్ కు రెస్పాండ్ కావాలని అన్నారు. బాలసదనపు చిన్నారులతో బర్త్డే లు మరియు ఇతర పండగలను జరుపుకోవాలనుకునే దాతలు డిసిపిఓ నెంబర్ 9492475105 ను సంప్రదించాలని అన్నారు. కలెక్టర్ వెంట కామారెడ్డి ఆర్డిఓ రంగనాథ చారి, జిల్లా సంక్షేమ అధికారి బావయ్య, సిడబ్ల్యుసి చైర్మన్ సత్యనారాయణ రెడ్డి, డిసిపిఓ స్రవంతి తదితరులు ఉన్నారు.

# పేదలకు ఇళ్ల స్థలాలు పంచాలని సిపిఎం వినతి




తెలంగాణ కెరటం నాగర్కర్నూల్ జిల్లా ప్రతినిధి (జూలై 9):నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం బల్మూరు మండల కేంద్రంలో గోదల్ రోడ్డు వైపున ఉన్న ఐదు ఎకరాల 20 గుంటల ప్రభుత్వ భూమిలో గతంలో పేదలకు ఇళ్ల స్థలాలు ఇచ్చారని, ఇల్లు నిర్మాణంకు అవకాశం కల్పించాలని కోరుతూ సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయంలో ఉపతాసిల్దార్ వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి శంకర్ నాయక్, మండల నాయకులు, లాల్ మహ్మద్, ఆంజనేయులు, మధు, బాలిస్వరయ్య తదితరులు పాల్గొన్నారు.

# మరణించిన కుటుంబానికి వనపర్తి ఎమ్మెల్యే తూడిమేగారెడ్డి ఆర్థిక సాయం



తెలంగాణ కెరటం వనపర్తి జిల్లా ప్రతినిధి: వనపర్తి పట్టణంలో 13వ వార్డుకు చెందిన ఎనుముల చిన్న లచ్చమ్మ ఈరోజు మరణించడం జరిగింది వార్డుకు చెందిన ప్రవీణ్ సాగర్ ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి సమాచారం ఇవ్వగా మున్సిపల్ చైర్మన్ పుట్టపాక మహేష్ మాజీ జెడ్పిటిసి వెంకటయ్య యాదవ్ వనపర్తి నియోజకవర్గ సమన్వయకర్త లక్కాకుల సతీష్ వనపర్తి పట్టణ అధ్యక్షులు చీర్ల విజయ చందర్ కౌన్సిలర్స్ నక్క రాములు లక్ష్మీ రవి యాదవ్ వనపర్తి అసెంబ్లీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ ద్యారపోగు వెంకటేష్, శశాంక్ సాగర్, ఆవుల శీను, మురళి ,రాజు, అందరు కలిసి మరణించిన ఎనుముల చిన్న లచ్చమ్మ మృతదేహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించి వారి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని భరోసా ఇవ్వడం జరిగింది

# సారు మీరు వెళ్లొద్దు.



తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (జూలై 9): నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట మండల పరిధిలోని నడింపల్లి పాఠశాల నుండి మంగళవారం పదోన్నతితో బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయుడు నాగిళ్ల శ్రీశైలం ను పాఠశాల ఉపాధ్యాయులు బదిలీపై వెళ్తున్న శ్రీశైలము శాలువా కప్పి పూలమాలవేశ సన్మానించారు. పాఠశాలలో చదువుతున్న చిన్నారి విద్యార్థులు అడ్డుపడి మీరు వెళ్లొద్దు సార్ అంటూ వేడుకుంటున్నారు. పిల్లల అభ్యర్థనను చూసిన ఉపాధ్యాయుడు బాధతో మళ్లీ వస్తాను అంటూ పిల్లలకు సర్ది చెబుతున్నాడు గత కొన్ని నెలలుగా పాఠశాలలో పనిచేస్తూ విద్యార్థిని విద్యార్థులతో మమేకమై పాఠాలు బోధించిన శ్రీశైలం బదిలీపై వెళ్లడం బాధగా ఉందని అన్నారు.

# ఘనంగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి జన్మదిన వేడుకలు



తెలంగాణ కెరటం స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ప్రతినిధి జూలై 9: ధర్మసాగర్ మండలం ముప్పారం గ్రామం లో స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే,మాజీ ఉపముఖ్యమంత్రి కడియం శ్రీహరి జన్మదినాన్ని కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకోవడం జరిగింది . ఈ కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షుడు చొక్కం యాదగిరి, గ్రామ ఇన్చార్జి, సీనియర్ నాయకుడు శ్యామల మహేందర్ రెడ్డి, గట్టు మల్లన్న దేవస్థాన డైరెక్టర్ పొన్నబోయిన వీరన్న, కడియం యువసేన కన్వీనర్ కోతిసాంబరాజు,మాజీ పీఏసీఎస్ డైరెక్టర్ రమేష్ రెడ్డి, మాజీ వార్డ్ మెంబర్ కొరిమి సతీష్, మాజీ సర్పంచ్ గోనెల సమ్మక్క– రాజయ్య, మాజీ ఎంపీటీసీ, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు పెద్ది శ్రీనివాసు,మాజీ ఉపసర్పంచ్ వేములకొండ రజిత –బిక్షపతి, మాజీ ఎంపీటీసీ కందుకూరి ప్రసాదు, మాజీ సర్పంచ్ గొల్లపల్లి వెంకట్రాజ్యం, మాజీ వార్డ్ మెంబర్లు సాగర్, మొగిలి, బూత్ అధ్యక్షుడు అన్నం యాదగిరి,అన్నం అశోక్,సుల్గరి వెంకన్న,గొనేలా గణేష్, భాస్కర్,కడియం అభిమానులు,గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# డయల్ 100 కాల్స్ కి తక్షణమే స్పందించి వెంటనే సంఘటనా స్థలానికి చేరుకోవాలి

- సైబర్ మోసాల పై ప్రజలకు అవగాహన కల్పించాలి
- మదనాపురం పోలీస్ స్టేషన్ ను ఆకస్మికగా తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ శ్రీమతి రక్షిత కె మూర్తి, ఐపిఎస్



తెలంగాణ కెరటం వనపర్తి జిల్లా ప్రతినిధి: జిల్లా ఎస్పీ శ్రీమతి రక్షిత కె మూర్తి, ఐపీఎస్ ఈరోజు ఆకస్మికంగా మదనపూర్ పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ లో ఎంత మంది సిబ్బంది ఉన్నారు, వారు ఏ ఏ విధులు నిర్వహిస్తున్నారో పరిశీలించారు. పోలీస్ స్టేషన్ నుండి రోజు ఎన్ని బ్లూ కోల్ట్స్, పెట్రో కార్స్ విధులు నిర్వహిస్తున్నాయని, పోలీస్ స్టేషన్ పరిధిలో ఎక్కడెక్కడ ఎన్ని బిట్స్ నడుస్తున్నాయని తెలుసుకొని ప్రాపర్ గా పెట్రోలింగ్ నిర్వహిస్తూ దొంగతనాలు జరగకుండా చూసుకోవాలని ఆదేశించారు. డయల్ 100 కాల్ రాగానే వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని సమస్య పరిష్కరించాలని, బ్లూకోల్ట్స్, నిరంతరం 24%ఇ%7 గస్తీ నిర్వహించాలని సూచించారు. పోలీస్ స్టేషన్ నందు గల రికార్డులను, ఫైల్స్ ను పరిశీలించారు %జుజుచీ% గురించి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు ప్రతి గ్రామంలో కూడలిలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని సూచించారు నూతన చట్టాల గురించి ప్రతి ఒక్కరికి అవగాహన కలిగి ఉండాలని అన్నారు ప్రజలకు ఎల్లపుడు అందుబాటులో వుంటూ ప్రజల సమస్యలను తీర్చాలని, ప్రజా ఫిర్యాదులలో ఎటువంటి జాప్యం చేయకుండా తక్షణమే స్పందించాలని సూచించారు. సిబ్బంది, అధికారులు అందరూ విధులు సక్రమంగా నిర్వహించడం ద్వారానే శాంతిభద్రతలు అదుపులో ఉంటాయని సూచించారు. ప్రస్తుత రోజుల్లో మద్యం సేవించి వాహనాలు నడపడం ద్వారా ఎక్కువగా ప్రమాదాలు జరుగుతున్నాయి కావున ప్రమాదాలను దృష్టిలో ఉంచుకొని పీస్ సిబ్బంది అందరూ డ్రంక్ అండ్ డ్రైవ్ చేసే వారిపై పై ఎక్కువ దృష్టి సారించి ప్రమాదాల నివారణకు కృషి చేయాలని సూచించారు. ఎస్ఐ శేఖరరెడ్డి మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# పదోన్నతి పై వెళ్లిన ఏయి కి. గణ సన్మానం



తెలంగాణ కెరటం వనపర్తి జిల్లా ప్రతినిధి: ఖిల్లా ఘనపురం మండలం పంచాయతీరాజ్ శాఖ %ూజు% గా విధులు నిర్వహించే కబీర్ దాసుగారు డిఇ గా పదోన్నతి పొంది నాగర్ కర్నూల్ కు బదిలీ అయిన సందర్భంగా ఆయనకు ఖిల్లా ఘనపురం మండల నాయకులు సింగల్ విండో డైరెక్టర్ సాయి చరణ్ రెడ్డి, వనపర్తి మాజీ ఎంపీపీ కిచ్చారెడ్డి శాలువాతో సన్మానించారు కార్యక్రమంలో మణిగిల్ల తిరుపతిరెడ్డి, న్యాయవాది బుచ్చన్న, నాయకులు తదితరులు పాల్గొన్నారు

# రాష్ట్ర మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ ని కలిసిన నారాయణఖేడ్ శాసన సభ్యులు శ్రీ డాక్టర్ పట్లోళ్ల సంజీవ రెడ్డి



తెలంగాణ కెరటం:నారాయణఖేడ్ నియోజకవర్గం ప్రతినిధి జులై 9: సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ ప్రజాలు బస్సులు లేక ఇబ్బంది పడుతున్నారని ఇప్పుడున్న బస్సులు సరిపోవట్లేదని ప్రజలు తమ రోజు వారీ పనులు కూడా బస్సులేక చేసుకోవడం ఇబ్బందిగా ఉందని గత ప్రభుత్వం నియోజకవర్గం లో బస్సు సౌకర్యాలను అసలు పట్టించుకోలేదని మంత్రివర్యులకు వివరించారు. ప్రజల సమస్య తీరాలంటే కనీసం 25 నూతన బస్సులు మంజూరి తో పాటు డ్రైవర్లు మరియు కాండక్టర్ లను భర్తీ చేయాలని విన్నవించారు. దీనికి మంత్రివర్యులు సానుకూలంగా స్పందించి బస్సుల ఏర్పాటు తొందరలోనే చేస్తానని మరియు డ్రైవర్స్ మరియు కాండక్టర్లను టీ స్ పి స్ సి ద్వారా పారదర్శకంగా నియామకాలు చేస్తామని తెలిపారు..

# సాయిబాబా దేవాలయంలో డాక్టర్ పేట భాస్కర్ ప్రత్యేక పూజలు



తెలంగాణ కెరటం, జగిత్యాల ప్రతినిధి, జూలై,09 : జాతీయ స్ఫూర్తి సేవారత్న అవార్డు లభించిన సందర్భంగా కోరుట్ల పట్టణంలోని సాయిబాబా దేవాలయంలో తెలంగాణ ప్రజాసంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పేట భాస్కర్ మంగళవారం తన మిత్రులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పేట భాస్కర్ మాట్లాడుతూ జాతీయ అవార్డుతో నా పై మరింత బాధ్యత పెరిగిందని, నన్ను గుర్తించి అవార్డు ప్రకటించిన స్ఫూర్తి సర్వీసెస్ సొసైటీ ఇండియా ఎన్జీవో సంస్థ వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఎల్లప్పుడు అ సాయినాథుని దీవెనలు, అత్మీయుల అండదండలు, సంఘ నాయకుల ప్రోద్భలంతో ప్రజా లక్ష్యపు అంచున నిరంతరం ఉద్యమిస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎలిశెట్టి గంగారెడ్డి, పసుల కృష్ణ ప్రసాద్, ఇట్యాల రాజేందర్, దాసరి రమేష్, శనిగారపు రాజేష్, షాహేద్, దినేష్ లు పాల్గొన్నారు.

# గణేష్ పల్లి లో బెల్టు షాపులపై రైడ్




తెలంగాణ కెరటం మర్కుక్ మండల ప్రతినిధి జూలై 09: సిద్దిపేట జిల్లా మర్కుక్ పోలీస్ స్టేషన్ పరిధిలోని గణేష్ పల్లి గ్రామ చౌరస్తాలో స్వర్గం శ్రీనివాస్ తండ్రి సత్యనారాయణ,వయసు 35 సంవత్సరములు తన [redacted] పోలీస్ అధికారుల సిబ్బంది మర్కుక్ పోలీసులు వెళ్లి షాపుపై రైడ్ చేసి బీర్లు విస్కీ బాటిల్ లు, లిక్కర్ బాటిల్ అందాజ మొత్తం 128 లీటర్ల మధ్యన్ని స్వాధీనం చేసుకోవడం జరిగింది. మర్కుక్ పోలీసులు కేసు నమోదు చేసి పరిశోధన ప్రారంభించారు. ఈ సందర్భంగా టాస్క్ ఫోర్స్ పోలీస్ అధికారులు, మాట్లాడుతూ పోలీస్ కమిషనర్ ఆదేశానుసారం జిల్లాలో అక్రమ వ్యాపారాలపై పటిష్టమైన నిఘా ఏర్పాటు చేయడం జరిగిందని, జిల్లాలో ఎక్కడైనా ప్రభుత్వ అనుమతి లేకుండా ఇసుక, పిడిఎస్ రైస్, అక్రమ రవాణా చేసిన నిల్వ ఉంచిన, బెల్ట్ షాపులు నడిపిన, చట్ట ప్రకారం కేసులు నమోదు చేసి చర్యలు తీసుకుంటామని తెలిపారు. గ్రామాలలో, పట్టణాలలో ఇసుక, అక్రమ రవాణా చేసిన, పిడిఎస్ రైస్ అక్రమంగా దాచిపెట్టిన బెల్ట్ షాపులు నడిపిన, గ్యాంబ్లింగ్, పేకాట, ప్రభుత్వం నిషేధించిన గుట్కాలు కలిగి ఉన్నా, రవాణా చేసిన మరిఏదైనా చట్ట వ్యతిరేకమైన కార్యక్రమాలు ఎవరైనా నిర్వహిస్తున్నట్లు తెలిస్తే సిద్దిపేట టాస్క్ ఫోర్స్ అధికారుల ఫోన్ నెంబర్లు 8712667445, 8712667446, 8712667447 లకు సమాచారం అందించాలని సూచించారు. సమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు.

# ఎంపీ అరవింద్ ను పరామర్శించిన రాష్ట్ర ఐఎంఏ నాయకులు




ంగాణ కెరటం, జగిత్యాల ప్రతినిధి, జూలై,09 : ఇటీవల మృతి చెందిన డి.శ్రీనివాస్ కుమారుడు, నిజామాబాద్ ఎంపి ధర్మపురి అరవింద్ ను మంగళవారం ఆయన నివాసంలో ఐఎంఏ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు డాక్టర్ అనుప్ రావు, కోరుట్ల ఐఎంఏ అధ్యక్షుడు డాక్టర్ రేగొండ రాజేష్ లు పరామర్శించారు. ఉమ్మడి రాష్ట్రంలో పిసిసి అధ్యక్షునిగా రెండు పర్యాయలు పని చేసి, ప్రత్యేక తెలంగాణ కోసం ఎంతగానో కృషి చేసిన శ్రీనివాస్ సేవలను గుర్తు చేసుకున్నారు

# మృతురాలి కుటుంబానికి 2000 రు. ఆర్థిక సాయం



తెలంగాణ కెరటం స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ప్రతినిధి జులై 9: ఘనపూర్ మండలం లోనీ చాగల్ గ్రామం లో మట్టవాడ సురేష్ భార్య మట్టెవాడ లక్ష్మీ ప్రసన్న మరణించారు. పార్థివ దేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేసి 2.000 వేల రూపాయలను ఆర్థిక సాయం చేసిన జనగామ జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు మాజీ స్టేషన్ ఘనపూర్ మండల సర్పంచుల ఫోరమ్ అధ్యక్షులు జనగాం జిల్లా మున్నూరు కాపు సంఘ%శీ% అధ్యక్షులు పోగుల సారంగపాణి వీరితోపాటు కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షులు చేపూరి కుమార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు చేపూరి ప్రభాకర్ కాంగ్రెస్ పార్టీ మండల యూత్ అధ్యక్షులు ఐలాపాక శ్రీనివాస్ మాజీ వార్డ్ నెంబర్ భాస్కుల విక్రమ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు భాస్కుల మహేష్ పొన్న రాజేష్ గణేష్ రాకేష్ విజయ్ అనిల్ ఇతర నాయకులు భాస్కల రామచంద్రం పార్టీ శ్రేణులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# భక్తిరత్న రామకోటి రామరాజుకు ఘన సన్మానం



భక్తి రంగంలో 25 సంవత్సరాల విశేష సేవలకు గాను జాతీయ స్థాయిలో భక్తిరత్న పురస్కారం అందుకున్న రామకోటి రామరాజును మంగళవారం నాడు ఎఫ్డిసి మాజీ చైర్మన్ బూర్గుపల్లి ప్రతాప్ రెడ్డి ఘనంగా సన్మానించారు.
ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గజ్వేల్ పట్టణ ముద్దుబిడ్డ,అపర రామ భక్తుడు రామకోటి రామరాజు గత 25 సంవత్సరాల పాటు భక్తి మార్గంలో తనదైన ముద్ర వేస్తు మరో రామదాసుగా భద్రాచల దేవస్థానమే గుర్తించడం మన గజ్వేల్ వాసిగా ఆనందంగా ఉందన్నారు. తన సేవలు సమాజానికి మేలుకొలుపుగా,అలుపెరగని యోధుడిలా పని చేస్తాడని, కొనియాడారు.మన తెలంగాణ ప్రాంతం నుండి భక్తిరత్న జాతీయ గౌరవ పురస్కారం రావడం హర్షించదగ్గ విషయమని మరెన్నో అవార్డులు, రివార్డు,భవిష్యత్తులో రామకోటి రామరాజును వరించాలని కోరారు.
ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రాజమౌళి,మాజీ జడ్పీటీసీ పంగ మల్లేశం, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్, కౌన్సిలర్స్ రహీం, మెట్టయ్య, శ్రీనివాస్, చందు, శ్రీధర్, నాయకులు నావాజ్ మీర,విజారత్ అలీ,స్వామి చారి,అహ్మద్,గోలి సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# అంటువ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

తెలంగాణ కెరటం, జగిత్యాల ప్రతినిధి, జూలై,09 : జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు కోరుట్ల మున్సిపల్ కమిషనర్ బట్టు తిరుపతి మంగళవారం ఉదయం పారిశుద్ధ్య పనులను పర్యవేక్షించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వర్షాకాలం దృష్ట్యా డెంగ్యూ, మలేరియా ఇతర అంటువ్యాధులు వ్యాప్తి చెందకుండా తగు జాగ్రత్తలు పాటించాలని కోరారు. ఇంటి ఆవరణలో నిలువ నీటిని ఉంచుకోకూడదని, ఇంటి చుట్టూ ఎలాంటి చెత్తా చెదారం లేకుండా చూడాలని సూచించారు. దోమలు గుడ్లు పెట్టి పెరుగుదలకు అనుకూలంగా ఉండే పూల కుండీలు, డ్రమ్ములు, పాత టైర్లు, కూలర్లు, కొబ్బరి చిప్పలు, మూత పెట్టని నీళ్ల కుండీలలో నిలువ నీరు ఉండకుండా చూసుకోవాలని, ప్లాస్టిక్ వ్యర్థాలను, పాత సామాన్లను ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకోవాలని కోరారు. దోమ కాటు బారి నుండి తప్పించుకునేందుకు దోమ తెరలను, నివారణ మందులను ఉపయోగించాలని, చేతులు, కాళ్ళు పూర్తిగా కప్పి ఉంచే పొడవాటి దుస్తులను మాత్రమే




ధరించాలని తెలిపారు. సాయంత్రం వేళలో కిటికీలు, తలుపులు మూసి ఉంచాలని, నీటి నిల్వలు గల వాటిని ఖాళీ చేసి డ్రై డే ను పాటించాలని సూచించారు. ప్రతి ఆదివారం ఉదయం 10 గంటలకు 10 నిమిషాలు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ, ఇంట్లో ఇంటి చుట్టూ పరిసర ప్రాంతాలను శుభ్రం చేసుకోవాలని తెలిపారు. ప్రజలందరూ పైన తెలిపిన సూచనలు పాటించి వ్యాధుల బారిన పడకుండా ఉండాలని కోరారు.

# ముదిరాజులను బిసి-డి నుండి బిసి-ఏ కు మార్చాలి.

తెలంగాణ కెరటం మద్దూరు ప్రతినిధి జులై(9). తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ మహాసభ అధ్యక్షులు బండ ప్రకాష్ ముదిరాజ్ ఆదేశాల మేరకు ఈ రోజు ముదిరాజులను బిసి-డి నుండి బిసి-ఏ కు మార్చాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన జిల్లా అధ్యక్షులు ధర్మా ముదిరాజ్ మరియు తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ సిద్దిపేట ప్రెసిడెంట్ గుర్రాల మల్లేశం ముదిరాజు మరియు సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి చొప్పరి సాగర్ ముదిరాజ్ మరియు కొమురవేల్లి దేవస్థానం మాజీ చైర్మన్ తెలంగాణ మహాసభ కార్యవర్గ సభ్యులు గీస భిక్షపతి ముదిరాజు తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తుపాకుల బాలరంగం వారు ఈ సందర్భంగా మీడియా సమావేశంలో మాట్లాడుతూ జూలై 15 నుండి




20 వరకు మండల మరియు గ్రామ స్థాయి నాయకులు అందరూ కలిసి తహశీల్దార్లకు వినతి పత్రాలు ఇవ్వాలని మీడియా ముకంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా నాయకులు మరియు మండల స్థాయి నాయకులు ముదిరాజ్ సోదరులందరూ పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు.

# మాగిషుగర్ ఫ్యాక్టరీ చైర్మన్ గా ఎండి షాదుల్ సబ్ఎంపిక.

తెలంగాణ కెరటం: నారాయణఖేడ్ నియోజకవర్గం ప్రతినిధి జూలై 9: సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గం పరిధిలోని కంగ్టి మండల్ జంగి(బి) గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎండి షాదుల్ సాబ్ ను రాష్ట్ర షుగర్ కేన్ కమిషనర్ మంగళవారం నాడు మాగీ షుగర్ ఫ్యాక్టరీ కి సంబంధించిన సిడిసి చైర్మన్ ఎంపిక చేస్తున్నట్లు ఉత్తర్వులను ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా షాదుల్ సబ్ మాట్లాడుతూ తన ఎంపికకు సహకరించిన రాష్ట్ర ఐటి అండ్ భారీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు కి. నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవ రెడ్డి కి. జహీరాబాద్ ఎంపీ సురేష్ షెట్కార్.జుక్కల్ ఎమ్మెల్యే లక్ష్మీకాంతరావు కి. ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు కి బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి కి ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు వారితోపాటు డిసీసీ జనరల్ సెక్రెటరీ పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు పట్లోళ్ల సుధాకర్ రెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. షుగర్ ఫ్యాక్టరీ అభివృద్ధి కోసం. రైతుల అభివృద్ధి కోసం తన శాయశక్తుల కృషి చేస్తానని ఆయన పత్రికా విలేకరులతో తెలిపారు.

# ఏబీవీపీ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు



తెలంగాణ కెరటం నారాయణఖేడ్ నియోజకవర్గం ప్రతినిధి జులై 9: సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ దేశ రక్షణ కోసం విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం ఏబీవీపీ రాజీలేని పోరాటం చేస్తుందని ఏబీవీపీ పూర్వ విద్యార్థి సంఘం జిల్లా నాయకుడు. కల్హేర్ మండలం బిజెపి అధ్యక్షుడు అన్నారు. మంగళవారం నారాయణఖేడ్ నియోజకవర్గ కేంద్రంలోని నిర్వహించిన ఏబీవీపీ 76వ ఆవిర్భావ దినోత్సవంలో పాల్గొని మాట్లాడారు. అంతకుముందే భారతమాత చిత్రపటానికి పూలమాలవేసి ఏబీవీపీ జెండాను ఆవిష్కరించారు

# ఎకరాకు రూ.15 వేలు..

తెలంగాణ ప్రభుత్వం పంట పెట్టుబడి సాయం అందిస్తున్న సంగతి తెలిసిందే. గత బీఆర్ఎస్ ప్రభుత్వం రైతు బంధు పేరుతో ఎకరాకు రూ. 10 అందించిన సంగతి తెలిసిందే. ఖరీఫ్, రబీ సీజన్లలో రెండు విడతలుగా రైతుల అకౌంట్లలో పంట పెట్టుబడి సాయం కోసం ప్రభుత్వం జమ చేసేది. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భరోసా పేరుతో కొత్త పథకాన్ని తీసుకొచ్చి ఈ మొత్తాన్ని రూ. 15 వేలకు పెంచింది. ఈ వానాకాలం సీజన్ నుంచి పంట సాగు చేసే రైతుల అకౌంట్లలో డబ్బులు జమ చేసేందుకు రెడీ అయింది. అందుకు కార్యచరణ కూడా రూపొందించింది.
ఈ నేపథ్యంలో రేవంత్ సర్కార్ కీలక నిర్ణయం తీసుకుంది. పథఖం అమల కోసం విధివిధానాల రూపకల్పనకు వేగంగా అడుగులు వేస్తోంది. అందులో భాగంగా అప్పటికే ఈ పథకంపై మంత్రి వర్గ ఉప సంఘాన్ని ఏర్పాటు చేశారు. తాజాగా.. హైదరాబాద్ మినహా మిగిలిన ఉమ్మడి జిల్లాల వారీగా ప్రత్యేక వర్క్ షాప్‌లను నిర్వహించేందుకు మంత్రివర్గ ఉపసంఘం రెడీ అయింది. తెలంగాణ వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సొంత జిల్లా ఖమ్మం నుంచి ఈ ప్రత్యేక కార్యక్రమాన్ని ప్రారంభించనున్నారు. డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఆధ్వర్యంలో ఏర్పాటైన మంత్రివర్గ ఉపసంఘంలో మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, శ్రీధర్‌బాబు సభ్యులుగా ఉన్నారు. వారితో పాటు ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇంఛార్జ్ మంత్రి హోదాలో రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి సైతం ఈ వర్క్ షాప్‌లో పాల్గొననున్నారు.

# బాధిత కుటుంబాన్ని పరామర్శించిన జువ్వాడి కృష్ణారావు



తెలంగాణ కెరటం, జగిత్యాల ప్రతినిధి, జూలై,09 : కోరుట్ల మండలం నాగులపేట గ్రామానికి చెందిన కేతిరెడ్డి మోహన్ రెడ్డి ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురై మృతి చెందగా, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు జువ్వాడి కృష్ణారావు మంగళవారం మోహన్ రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సంతాపం తెలిపారు. ఈ జువ్వాడి కృష్ణారావు వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు కోరుట్ల నియోజకవర్గం యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎలేటి మహిపాల్ రెడ్డి, మెట్పల్లి బ్లాక్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు అల్లూరి మహేందర్ రెడ్డి, మెట్పల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జెట్టి లింగం, నర్సారెడ్డి, జనిల్, గంగా నరసయ్య, శేఖర్ రెడ్డి, స్వామి, వెంకటి, సైదు గంగాధర్ తదితరులు ఉన్నారు.

# సిత్లా మాతను దర్శించుకున్న బీజేపీ రాష్ట్ర కార్యవర్గ నాయకులు సురభి నవీన్



తెలంగాణ కెరటం, జగిత్యాల ప్రతినిధి, జూలై,09 : వర్షాలు సమద్ధిగా కురిసి పంటలు బాగా పండాలని, పశువులు బాగుండాలని, ప్రజలందరూ క్షేమంగా ఉండాలని గిరిజన బంజారాలు ప్రతి యేటా నిర్వహించే సాంప్రదాయ సీత్లా పండుగ సందర్భంగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, కోరుట్ల నియోజకవర్గ నాయకులు సురభి నవీన్ కుమార్ మంగళవారం ఇబ్రహీంపట్నం మండలం డబ్బా గ్రామంలో, మెట్పల్లి మండలం కేసీఆర్ తాండాలలో సిత్లా మాతను దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు బీజేపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# శ్రీ చైతన్య భారతి హై స్కూల్ లో వన మహోత్సవం



తెలంగాణ కెరటం, జగిత్యాల ప్రతినిధి, జూలై,09 : వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా జగిత్యాల డిఈఓ ఆదేశాల మేరకు కోరుట్ల మండలం పైడిమడుగు గ్రామంలోని శ్రీ చైతన్య భారతి హై స్కూల్ లో పాఠశాల ఆవరణంలో మంగళవారం ఉపాధ్యాయులు, విద్యార్థులతో కలిసి మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ మ్యాకల శ్రీనివాస్, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# అధికారులను అడ్డుకున్న పోడు రైతులు



తెలంగాణ కెరటం,జులై 9: కౌటాల : కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్ నగర్ మండలం కడంబా పోడు వ్యవసాయ రైతులకు పారెస్టు అధికారులకు మధ్య మంగళ వారం వాగ్వాదం చోటు చేసుకుంది. సాగుచేసుకుంటున్న భూముల్లో మొక్కలు నాటాలని పారెస్ట్ అధికారులు కడంబ కు వెళ్ళడంతో రైతులు గ్రామస్థులు అధికారులను అడ్డుకున్నారు. దీంతో గ్రామస్తుల మధ్య ఫారెస్ట్ అధికారుల మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. కాగజ్‌నగర్ మండలం కడంబ గ్రామానికి చెందిన సుమారు యాభై కుటుంబాలు 40 సంవత్సరాలు గా పోడు వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నామని, ఇప్పుడు పారెస్ట్ అధికారులు మా భూములను లాక్కోవాలని చూస్తున్నారని ఆందోళన చెందుతున్నారు. మా ప్రాణాలైనా వధులుకుంటాం కానీ మేము సాగు చేసు కుంటున్న భూములను వదిలి పెట్టమని తెలిపారు.

# ఘనంగా బట్టు అంజిరెడ్డి జన్మదిన వేడుకలు

తెలంగాణ కెరటం మర్కుక్ మండల ప్రతినిధి జూలై 09: సిద్దిపేట జిల్లా ములుగు మండలంలో డిసిసిబి డైరెక్టర్ బట్టు అంజిరెడ్డి జన్మదిన వేడుకలు ములుగులో గల తన ఫామ్ హౌస్ లో ఘనంగా జరిగాయి.బిఆర్ఎస్ పార్టీ అధినేత,మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ వెంట నిత్యం తన వెంటే ఉంటూ, కెసిఆర్ కి సన్నిహితుడుగా ఉంటున్న బట్టు అంజిరెడ్డికి మర్కుక్ మండల ఎంపీపీ పాండు గౌడ్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.
ఈ కార్యక్రమంలో అలీరాజపేటకు చెందిన యువ హీరో అనిల్ మొగలి,నాయకులు లింగారెడ్డి, రాజేష్ గౌడ్,శశిధర్,దుర్గాప్రసాద్, మధుసూదన్ రెడ్డి,షమ్మని భాస్కర్, సుధాకర్,శ్రీను,స్వామి గౌడ్,అజయ్, కర్ణాకర్, చిన్ని కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# జూలై 13న ఎన్ పిఆర్డి సిద్దిపేట జిల్లా 3వ మహాసభలు జయప్రదం చెయాలి

- దుబ్బాక లో కరపత్రం విడుదల చేస్తున్న నాయకులు
- వికలాంగుల బ్యాక్ లాగ్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలి
- ఎన్ పి ఆర్ డి జిల్లా అధ్యక్షులు ఎండి సాజిద్

దుబ్బాక:జూలై 09,(తెలంగాణ కెరటం): వికలాంగుల హక్కుల జాతీయ వేదిక (ఎన్ పి ఆర్ డి) జులై 13న సిద్దిపేట జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ దుబ్బాకలో మంగళవారం రోజున కరపత్రం విడుదల చేశారు.ఈ సందర్భంగా ఎన్ పి ఆర్ డి జిల్లా అధ్యక్షులు ఎండి సాజీద్ మాట్లాడుతూ, 2011జనాభా లెక్కల ప్రకారం దేశంలో 2.21శాతం మంది వికలాంగులు ఉన్నారని, ఘనంకల రిపోర్ట్ ప్రకారం 19 శాతం మంది చూపు, వినికిడి లోపం కలిగి ఉన్నారని, 8శాతం మంది బహుళ వైకాల్యం కలిగి ఉన్నారని అన్నారు.76శాతం మంది గ్రామీణ ప్రాంతంలో,24శాతం మంది పట్టణ ప్రాంతంలో నివసిస్తున్నారని అన్నారు. ప్రభుత్వ మరియు ప్రభుత్వయేతార సౌకర్యాలు వికలాంగులకు అందడం లేదన్నారు. తెలంగాణ రాష్ట్రంలో 40 లక్షల మంది వికలాంగులు ఉంటే పెన్షన్స్ కేవలం 5.75లక్షల మందికే వస్తున్నాయని అన్నారు.
ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న వికలాంగుల బ్యాక్ లాగ్ పోస్టులను ప్రకటించి,ప్రత్యేక నోటిఫికేషన్ ద్వారా భర్తీ చేయాలని డిమాండ్ చేశారు.అసెంబ్లీ ఎన్నికల్లో వికలాంగులకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని అన్నారు.నిరుద్యోగ వికలాంగులకు స్వయం ఉపాధి కల్పించేందుకు ప్రభుత్వ, ప్రయివేట్ భాగస్వామ్యంతో ప్రత్యేక పథకాన్ని ప్రవేశ పెట్టాలని డిమాండ్ చేశారు.వికలాంగులపై జరుగుతున్న వేధింపులు అరికట్టెందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవలని అన్నారు.తీవ్ర వైకాల్యం కలిగిన వికలాంగులకు ప్రత్యేక అలవెన్స్ ఇవ్వాలని



నిర్ణయం చేసిన ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు.పెండింగ్ లో ఉన్న వివాహ ప్రోత్సాహకం నిధులు వెంటనే విడుదల చేయాలని అన్నారు. రాష్ట్రంలో వికలాంగుల సంక్షేమ శాఖ అధికారులు ఏకపక్షంగా వ్యవహారిస్తున్నారని ఆరోపించారు.సామూహిక ప్రాంతాలన్నీ అవరోధ రహితంగా మార్చాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయం చేసి 4 ఏండ్లు అవుతున్న ఎలాంటి పురోగతిలేదన్నారు.2016వికలాంగుల హక్కుల పరిరక్షణ చట్టం అమలు పర్యవేక్షణ కోసం రాష్ట్ర, జిల్లా, మండల స్థాయిలో కో ఆర్డినేషన్ కమిటీలను ఎందుకు ఏర్పాటు చేయడం లేదని ప్రశ్నించారు.మానసిక, అంటీజం, హేమోఫిలియా, సికిల్ సెల్ కండరాల క్షినత వంటి వైఖల్యాలు కలిగిన వికలాంగుల సంక్షేమ%శీ% కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా ద్రుష్టి పెట్టాలని డిమాండ్ చేశారు. జులై 13న జిల్లా మహాసభ ఎన్ పి ఆర్ డి సిద్దిపేట జిల్లా 3వ మహాసభ జులై 13న సిద్దిపేట పట్టణంలో నిర్వహిస్తున్నామని తెలిపారు.మహాసభల్లో జిల్లాలోని వికలాంగుల సమస్యలను చర్చించి భవిష్యత్ కార్యాచరణ రూపొందిస్తామని అన్నారు.జిల్లాలోని వికలాంగులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలపునిచ్చారు.ఈ కార్యక్రమంలో లక్మి నర్సయ్య, నర్సింలు, రవి, రాజయ్య, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

# నీట్ లీకేజీ మాఫియాకు వత్తాసు పలుకుతున్న ప్రధాని నరేంద్రమోడీ

- విద్యార్థులకు న్యాయం జరిగే వరకు పోరాడుతాం
- పి. డి. ఎస్ .యు. జిల్లా ఉపాధ్యక్షుడు ఎల్, అనిల్ కుమార్ వెల్లడి

తెలంగాణ కెరటం బాల్కొండ నియోజకవర్గం ప్రతినిధి జులై 9 : ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో నీట్ పరీక్షను రద్దు చేయాలని, విద్యార్థులకు న్యాయం చేయాలని పి డి ఎస్ యు జిల్లా ఉపాధ్యక్షులు అనిల్ కుమార్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నిజామాబాద్ జిల్లామోర్తాడ్ మండల కేంద్రంలో మంగళవారం విలేకరుల సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు అనిల్ కుమార్ మాట్లాడారు. నీట్ పరీక్ష పేపర్ లీకేజ్ వ్యవహారంపై దేశవ్యాప్తంగా ఆందోళనల కార్యక్రమాలు జోరుగా కొనసాగుతున్నయని అన్నారు. దాదాపు 23 లక్షల మంది విద్యార్థులు ఈ నీట్ పరీక్ష లీకేజీ ద్వారా నష్టపోయారని, దేశం అంతటా నీట్ పరీక్షను రద్దు చేయాలంటూ దేశవ్యాప్తంగా ఆందోళనలు జరుగుతున్నప్పటికీ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వానికి మాత్రం చీమ కుట్టినట్లు కూడా లేదని ఆయన ఆరోపించారు. కేంద్రమంత్రి సైతం రెండు ప్రాంతాల్లోనే నీట్ పరీక్ష లీక్ అయిందని తెలియజేయడం కేంద్రమంత్రి అలా పేర్కొనడం విడ్డూరమని పి డి ఎస్ యు నాయకులు అన్నారు. ఆ రెండు ప్రాంతాల్లోనే నీట్ పరీక్ష పై విచారణ జరిపిస్తామని కేంద్రమంత్రి తెలియజేయడం సిగ్గుచేటు అన్నారు.సాక్షాత్తు ఈ దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు కూడా పేపర్ లీక్ అయిందని చెప్పిన కూడ,ప్రభుత్వం ఇంకా పరీక్షను రద్దు చేయకపోవడం ఏంటని విద్యార్థుల తరపున పి డి ఎస్ యు నాయకులు ప్రశ్నించారు. ఇది ఎవరి స్వార్థాల ప్రయోజనాల కోసం, విద్యార్థుల భవిష్యత్తుతో ఆటలాడుతున్నారు అని వారు ప్రశ్నించారు. లీకేజీ మాఫియా కు మోడీ ప్రభుత్వం తోత్తుల వ్యవహరిచటం సిగ్గుచేటని అని ఆరోపించారు.ఈ ఘటన పైన మోడీ ఇప్పటివరకు ఎందుకు స్పందించడం లేదని, కేంద్రమంత్రి నీట్ పరీక్ష లీకేజీ వ్యవహారం కుబాధ్యత వహిస్తూ వెంటనేరాజీనామా చేయాలని పి డి ఎస్ యు నాయకులు డిమాండ్ చేశారు. నీట్ పరీక్ష లీకేజీ కి బాధ్యత వహించకపోగా, నీట్ పరీక్ష లీకేజీలా పై లేనిపోని కథలు అల్లుతూ, విద్యార్థులతోపాటు వారి తల్లిదండ్రులతో చెలగాటమాడుతున్నారని వారు ఆరోపించారు. అదే విధంగా మోడీ ఎందుకు స్పందించడం



లేదో చెప్పాలని, ప్రతిపక్షాలు పార్లమెంటులో చర్చ పెట్టాలన్న ఎందుకు చర్చ పెట్టడం లేదని దీని వెనుక అంతర్యం ఏంటని పి డి ఎస్ యు నాయకులు ప్రశ్నించారు. నీట్ పరీక్ష పత్రాల లీకేజ్ వ్యవహారంపై ప్రధాని మోడీ, ఆయన అనుచర గలం, కేంద్ర ప్రభుత్వం మౌనంగా ఉంటే దేశవ్యాప్తంగా మరిన్ని ఆందోళనలు చేస్తామని వారు హెచ్చరించారు.పార్లమెంటు లో చర్చ పెట్టాలని వారు డిమాండ్ చేశారు. అదేవిధంగా విద్యార్థుల భవిష్యత్తు కారణమైన ఏ ఒక్కరిని కూడా విడిచిపెట్టకుండా కఠినంగా శిక్షించాలని, ఇలాంటి సంఘటనలు మళ్లీ పునర వృత్తం కాకుండా చూడాలని వారు అన్నారు. దేశ ప్రధాని నరేంద్ర మోడీ ఇప్పటికైనా విద్యార్థుల భవిష్యత్తును దృష్ట పెట్టుకుని, సంబంధిత మంత్రిని రాజీనామా చేయించి, నీట్ పరీక్షను రద్దుచేసి, తిరిగి నీటి పరీక్ష అమలు చేయాలని, లేకుంటే దేశవ్యాప్తంగా ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యు ఏరియా నాయకులు మహేష్, విద్యార్థిని, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ వ్యవస్థలో దళిత పోలీసులపై చులకన ఎందుకు

తెలంగాణ కెరటం మెదక్ జిల్లా ప్రతినిధి:- భారతదేశానికి స్వతంత్రం వచ్చిన కాడి నుంచి దళిత ఉన్నతాధికారుల నుంచి కింది స్థాయి అధికారుల వరకు ఒత్తిళ్లకు గురి అవుతున్నా కానీ దళితుల సంక్షేమం అభివృద్ధి రక్షణ లపై రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో ఇప్పటి వరకు ఎలాంటి చర్చ జరపకపోవడం దళితుల పట్ల అవమానకరంగా జరుగుతున్న దాడులను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చొరవ చూపి ఉన్నత అధికారుల నుండి



కిందిస్థాయి దళిత అధికారులను కాపాడుకునే బాధ్యత ప్రతి దళితుడి మీద ఉందని మాల మహానాడు జిల్లా అధ్యక్షులు కల్లూరి సంజీవయ్య డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మెదక్ జిల్లా వెల్దుర్తి మండలం లో మాల మహానాడు ముఖ్య నాయకులు చర్చించారు. అసెంబ్లీ ఎన్నికల సమావేశంలో చేవెళ్ల ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్ [redacted] అమలు చేసిన దళిత బంధు పథకం స్థానంలో అంబేద్కర్ అభయహస్తం పథకాన్ని 12 లక్షలకు పెంచి అమలు చేస్తామని హామీ ఇవ్వగా హామీగానే మిగిలిపోయిందని వాపోయారు అంబేద్కర్ అభయహస్తం పథకానికి మార్గదర్శకాలను రూపొందించి వెంటనే అమలు చేయాలని మెదక్ జిల్లా మాల మహానాడు అధ్యక్షులు కల్లూరి సంజీవయ్య డిమాండ్ చేశారు. ఎస్సీ రిజర్వేషన్, ఎస్సీ కమిషన్ను విభజించి ఎస్సీ ఎస్టీల ప్రత్యేక కమిషన్ ఏర్పాటు చేస్తే గాని ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు నెరవేరయని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ఎటు చూసినా ఎస్సీ ఎస్టీలపై పెరుగుతున్న అత్యాచారాలను అరికట్టేందుకు చర్యలు వెంటనే తీసుకోవాలని కల్లూరి సంజీవయ్యఆవేదన వ్యక్తం చేశారు. దళిత పోలీసులపై దౌర్జన్యాలు రోజురోజుకు అధికం అవుతున్నా కానీ రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం సిగ్గుచేటని మెదక్ జిల్లా మాల [redacted] కల్లూరి సంజీవయ్య ఆవేదన

## భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో పరిగి మండలంలో తాహసిల్దార్ కి మెమోరండం ఇవ్వడం జరిగింది



తెలంగాణ కెరటం వికారాబాద్ జిల్లా పరిగి ప్రతినిధి 9: రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు రాష్ట్ర కిసాన్ మోర్చా అధ్యక్షులు కొండపల్లి శ్రీధర్ రెడ్డి అన్న సూచన మేరకు పరిగి మండల కేంద్రంలో తహసిల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ గారికి ఇవ్వడం జరిగింది 1) కాంగ్రెస్ ప్రభుత్వం తన మేనిఫెస్టోలో పేర్కొన్నటువంటి రైతులకు ఇచ్చిన అన్ని హామీలు బేషరతుగా అమలు చేయాలని బిజెపి డిమాండ్ 2) రైతులకు రెండు లక్షల రుణమాఫీ వెంటనే అమలు చేయాలని బిజెపి డిమాండ్ 3) రైతు బంధు ఎకరాకు 15 వేల రూపాయలు ఇస్తామన్న ఆమెని వెంటనే అమలు చేయాలని బిజెపి డిమాండ్ 4)వ్యవసాయ కూలీలకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీని సంవత్సరానికి 12000 సంవత్సరానికి వెంటనే అమలు చేయాలి బిజెపి డిమాండ్ 5) తెలంగాణలో ప్రధానమంత్రి పంట భీమ యోజనను వెంటనే అమలు చేయాలి బిజెపి డిమాండ్

ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ అసెంబ్లీ కన్వీనర్ ఉగ్ర నరసింహ, వికారాబాద్ జిల్లా బిజెపి కార్యదర్శి పెంటయ్య గుప్తా, వికారాబాద్ జిల్లా కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి .జనార్దన్ రెడ్డి, ఓబీసీ మోర్చా వికారాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీశైలం, ఓ బీసీ మోర్చా వికారాబాద్ జిల్లా ఉపాధ్యక్షులు కాసుల శ్రీనివాస్, ( మాజీ సర్పంచ్), పరిగి బిజెపి పట్టణ అధ్యక్షులు బాలకృష్ణారెడ్డి, పరిగి రూరల్ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి,నరేష్ యాదవ్, సాయి కృష్ణ,సీనియర్ నాయకులు నర్సింలు, రాజు, శ్రీనివాస్, దసయ్య, నవీన్ తదితరులు పాల్గొన్నారు...

# నాయి బ్రాహ్మణ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి

**– సిద్దిపేట జిల్లా నూతన కమిటీ అధ్యక్షులు కొత్వాల్ నరేందర్**
**– ప్రధాన కార్యదర్శి కొండూరు సతీష్ కుమార్**



నాయిబ్రాహ్మణులు రాజకీయంగా ఎదగాలని,అయితే రాజకీయాల కోసం సంఘీయులలని కొందరు వ్యక్తులు మోసం చేస్తూ పబం గడుపుకుంటున్నారని అలా చేయొద్దని,అందుకనే రాష్ట్ర నాయకత్వాలతో సంబందం లేకుండా స్వతంత్రంగా సిద్దిపేట జిల్లా సంఘం నిర్మాణం పూర్తి చేసినట్లు సిద్దిపేట జిల్లా నాయిబ్రహ్మణ సంఘం జిల్లా అధ్యక్షులు కొత్వాల్ యాద నరెందర్, ప్రధాన కార్య దర్శి కొండూరి సతీష్ కుమార్ లు తెలిపారు.

మర్కుక్ మండల కేంద్రంలో మండల అధ్యక్షులు లింగంపల్లి ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ నాయి బ్రాహ్మణులు రోజురోజుకు ఆర్థికంగా చితికిపోతూ మైనారిటీలోకి పడిపోతున్న తమ కులస్తులను ఆదుకోవడానికి,కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేయాలని,తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంలో అన్ని కులాలకు సముచిత స్థానం అందిస్తున్న,తమ మంగలి కులస్తులు మైనార్టీలోకి పడిపోతున్నారని వారి అభ్యునతికి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టాలని, కార్పోరే షన్ ఏర్పాటు చేసి తక్షణ సహాయం ప్రకటించి ప్రతి కుటుంబానికి ప్రత్యేక నిధులు విడుదల చేయాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు.ప్రతి కుటుంబానికి 2 లక్ష రూపాయల 100 శాతం సబ్సిడితో అందించాలని అన్నారు.వైద్యవృత్తిని ప్రపంచానికి పరిచయం చేసిన వృత్తిగా, నేటి డాక్టర్లకు తీసిపోకుండ ప్రత్యక్ష సేవలు చేసే కులవృత్తి దారులు నాయి బ్రాహ్మణులు అని,ఆరోగ్య విషయంలో రాజీలేని సేవలు చేసే తమ నాయి బ్రాహ్మణులకు నేడు భరోసలేని జీవితాలు జదుపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

కేంద్ర రాష్ట్ర ప్రభు త్వాల ఉద్యోగాలలో అంగన్వాడి, ఆశ కార్యకర్తలుగా, ఎఎన్ఎంతో పాటుగా పలు ఉద్యోగాలలో తమ నాయి బ్రహ్మణ మహిళలకు మెదటి ప్రాధాన్యత అవకశాలను కల్పించాలని జిల్లా నాయకులు ముక్త కంఠంగా కోరారు. అలగే ప్రభుత్వాలు గర్తించిన దేవాలయాల్లో పాలకవర్గం సభ్యులుగా అవకాశాలను కల్పించాలని, అలాగే కల్యాన కట్టలో పుట్టువెంటుకలను తీస్తున్న వారికి ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు అల్వాల స్వామి,ఉపాధ్యక్షులు సింగిరాల శ్రీనివాస్, సలహాదారులు కొండూరు అరవింద్, మర్కుక్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కోత్వాల్ రాజు,గౌరవ అధ్యక్షులు వెంకన్న,ఉపాధ్యక్షులు లింగంపల్లి నర్సింలు, మండల ప్రధాన కార్యదర్శి తొలిచుక్క నర్సింలు, కోశాధికారి భద్రకామ బాలకృష్ణ,సహాయ కార్యదర్శి దామరకుంట బాబు,జగదేవ్పూర్ గ్రామ అధ్యక్షులు హరిప్రసాద్,తదితరులు పాల్గోన్నారు.

## బిబిపేట్ పెద్ద చెరువును ట్యాంక్ బండ్ గా ఏర్పాటు చేయాలి

**– బీబీ పేట మాజీ ఎంపిటిసి కొరివి నీరజ నర్సింలు.**



తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూలై 9: కామారెడ్డి జిల్లా బీబీపేట్ మండల కేంద్రంలోని పెద్దచెరువును మినీ ట్యాంకి బండిగా ఏర్పాటు చెయ్యాలని బీబీ పేట ఎంపీటీసీ కొరివి నీరజ నరసింహులు అన్నారు. కామారెడ్డి జిల్లా బిబిపేట్ మండల్ లో మినీ ట్యాంక్ బండి ఏర్పాటు చేయాలని ప్రజల ఆలోచన 510 ఎకరాల ఉన్న చెరువు ఒక్కటిఎంసి వాటర్ అందులో ఉండడంతో ప్రతి ఒక్కరికి జీవన ఉపాధి కలిగిస్తుంది. పూర్వం బిబిపేట చరిత్రలో కొన్ని సంవత్సరాల క్రింద కలకత్తా తంబలపాకుల తోటలు ఈ చెరువు కింద ఉండేటి ఇకనుంచి కలకత్తా కు తమలపాకులు లారీల మీద పోయేటి కొత్త బడ్జెట్లో బిబిపేట విలేజ్ కి చెరుకు స్పెషల్ బడ్జెట్ గా ప్రభుత్వం మినీ ట్యాంక్ బండ్ల ఏర్పాటు చేసి ఏడు గ్రామాలైన చెరువుకు ఈ నీళ్లు ఎంతో అవసరం పడుతది. ఇప్పటికీ తూములు 5 తూములు ఉండడంతో అవి కూడా రిపేరింగ్ కి ఉన్నాయి అది కూడా దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వంఅలాగే ఇప్పటికి చెరువులో నీళ్లు లేనందున బిబిపేట చెరువు అయినా ఇందులోకి నీళ్లు వచ్చే విధంగా లిఫ్టుల ద్వారా ఎత్తిపోతల పథకం దారుణన బిబిపేట చెరువులకు నీళ్లు ప్రభుత్వం తీసుకోవచ్చి ఇందులోకి వదిలేసి ఇస్తే 1000 ఎకరాల రైతులు బాగుపడతారు. రాష్ట్ర ప్రభుత్వం స్థానిక నాయకులు ప్రభుత్వ %శీ% దృష్టికి తీసుకెళ్లి ట్యాంక్ బండ్లు నిర్మాణానికి కృషి చేయాలని ఒక ప్రకటనల తెలిపారు.

## ప్రధాని పిలుపుతో మొక్కలు నాటిన మాజీ జెడ్పీటీసి సభ్యుడు పంజా విజయకుమార్.



తెలంగాణ కెరటం, ఉమ్మడి మెదక్ జిల్లా, ప్రధాన ప్రతినిధి జులై 9: ప్రధాని పిలుపుతో మొక్కలు నాటే కార్యక్రమం. సోమవారం ఉదయం మెదక్ భారతీయ జనతా పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్, నిజాంపేట్ మాజీ జడ్పిటిసి సభ్యుడు పంజ. విజయ్ కుమార్ రామాయంపేట మున్సిపాలిటీలో ప్రభుత్వ మైదానం వద్ద హాస్టల్ ముందు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పిలుపుతో మొక్కలు నాటడం జరిగింది.ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు నవత రాజేంద్రప్రసాద్, దామోదర్ రావు,శంకర్ గౌడ్,కొడపర్తి నరేందర్,బండారి ఎల్ల గౌడ్ బిజెపి మండలాధ్యక్షుడు బానప్ప గారి దయానంద రెడ్డి,సతీష్ రావు, లక్ష్మణ్,నరేష్ యాదవ్, స్వామి, అనిల్ నిజాంపేట మండల నాయకులు పాల్గొన్నారు.

## బంగారు పతకం సాధించిన ప్రతిభను అభినందించిన జహీరాబాద్ ఎంపీ: సురేష్ షెట్కార్



తెలంగాణ కెరటం పిట్లం ప్రతినిధి జూలై 9: కామారెడ్డి జిల్లా పిట్లం మండల కేంద్రానికి చెందిన కుమారి తక్కడపల్లి ప్రతివను జహీరాబాద్ పార్లమెంటు సభ్యులు సురేష్ సెట్కార్ మంగళవారం నాడు ఆమెను అభినందించారు. వివరాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి. జూన్ 20 నుండి 26వ తేదీ వరకు భూటాన్ దేశంలోని పెన్సిలింగ్ నగరంలో జరిగిన అంతర్జాతీయ గ్రాప్లింగ్ టోర్నమెంట్లో బంగారు పతకం (గోల్డ్ మెడల్) సాధించిన కుమారి తక్కడపల్లి ప్రతిభ ఎంపీ సురేష్ షెట్కర్ ను మంగళవారం నాడు మర్యాదపూర్వకంగా కలిశారు. త్వరలో జరగనున్న ప్రపంచ స్థాయి పోటీల్లో పాల్గొని మరిన్ని బంగారు పతకాలను సాధించి మన భారతదేశముకు మంచి పేరు తేవాలని ఆయన అభినందించారు. నా సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని ఆమెతో ఆయన అన్నారు. ఈ టోర్నమెంట్ కొరకు స్పాన్సర్షిప్ అందించిన మాజీ అసెంబ్లీ స్పీకర్ బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి కోడలు సోనీ రెడ్డి అందించారు. సోనీ రెడ్డికి కుమారి ప్రతిభ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## 20వ వార్డు ను పరిశీలించిన మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందుపియా..



తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి జులై 9: కామారెడ్డి పట్టణంలోని 20వ వార్డు ను పరిశీలించిన మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందుప్రియ మాట్లాడుతూ,డ్రై కార్యక్రమం నిర్వహించడం జరిగింది కామారెడ్డి పట్టణ ప్రజలందరూ ఎప్పటికప్పుడు ఇంటి బయట ఉండే కుండ్ల నీళ్లను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కాలనీ వాసులకు చెప్పడం జరిగింది అలాగే మురికి కాలువలను రోడ్లను, పిచ్చి మొక్కలను ఎప్పటికప్పుడు క్లీన్ చేయాలని మున్సిపల్ అధికారులకు ఆదేశించారు మాస్ క్లీనింగ్ కూడా పెట్టడం జరుగుతుంది, అని చైర్పర్సన్ ఇందుప్రియ తెలిపారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సుజాత, వార్డ్ కౌన్సిలర్, తాయాబ సుల్తానా అంజాద్, అంగన్వాడీ టీచర్లు, ఆశ వర్కర్లు పాల్గొన్నారు...

## బుయ్యని శ్రీనివాస్ రెడ్డి తో అఎంసీ వైస్ చైర్మన్ నర్సి రెడ్డి గారి మర్యాద పూర్వక భేటీ



ర్ బి ఓ సి సంస్థ అధినేత గౌరవ శ్రీ బుయ్యని శ్రీనివాస్ రెడ్డి గారి తో నూతనంగా నియామకమైన అఎంసీ వైస్ ఛైర్మన్ ఎం నర్సి రెడ్డి మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది శుభాకాంక్షలు తెలిపిన బుయ్యని శ్రీనివాస్ రెడ్డి , రైతులకు అందుబాటులో ఉండి మండలం, నియోజకవర్గం రైతులకు సేవలు అందించడమే లక్ష్యంగా పనిచేయాలని కోరారు

### అంగన్వాడి ఆయాకు ఘనంగా పదవి విరమణ వీడ్కోలు

తెలంగాణ కెరటం: రాయపోల్ ప్రతినిధి: జూలై 9: రాయపోల్ మండల కేంద్రంలోని నాలుగవ అంగన్వాడి సెంటర్ సంగం సావిత్రి పదవి విరమణ కార్యక్రమాన్ని అంగన్వాడి సెంటర్లో ఘనంగా పదవి విరమణ వీడ్కోలు సమావేశం నిర్వహించారు. కార్యక్రమానికి గజ్వేల్ ఐసిడిఎస్ సూపర్వైజర్ షబానా ముఖ్య అతిథిగా హాజరై అంగన్వాడి టీచర్లతో పాటు ఐకెపి సిబ్బందితో కలిసి ఘనంగా వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ ఐసిడిఎస్ సూపర్వైజర్ షబానా మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాల నుండి పనిచేస్తుందన్నారు .ఎంత ఉన్నంత స్థాయి ఉద్యోగి కైనా పదవి విరమణ తప్పక అన్నారు. పదవి విరమణ చేసినవారు నిరుత్సాహం చెందాల్సిన అవసరం లేదన్నారు. సేవా బావ గారు వారికి విరమణ ఉండదన్నారు. ఈ కార్యక్రమంలో ఐకెపి ఎపిఎం ప్రసాద్ సిసి కిష్టయ్య, పంచాయతీ సెక్రెటరీ శివకుమార్, అంగన్వాడి టీచర్లు రేఖ పద్మ ఆగమ్మ సంతోష తదితరులు పాల్గొన్నారు.

## ఇచ్చిన మాట నిలబెట్టుకున్న బాల్కొండ నియోజకవర్గం ఇన్చార్జి కాంగ్రెస్ నాయకులు ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి



తెలంగాణ కెరటం బాల్కొండ నియోజకవర్గం ప్రతినిధి జులై 9 : నిజామాబాద్ జిల్లా కమ్మర్ పల్లి మండలం ఉప్పులూరు గ్రామానికి చెందిన రంగుల భూమేష్ గౌడ్ గత కొద్ది రోజుల క్రితం మృతి చెందడం, ఈ విషయం తెలుసుకున్న ప్రజా సేవకులు, నియోజకవర్గం ఇన్చార్జ్ కాంగ్రెస్ నాయకులు ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి మృతి చెందిన రంగుల భూమేష్ గౌడ్ కుటుంబాన్ని పరామర్శించి వారి కుటుంబ సభ్యులకు మనోధర్యాన్ని గత కొద్దిలో కొద్దిరోజుల క్రితం అంతేకాకుండా మృతి చెందిన రంగుల భూమేష్ గౌడ్ కూతురు రంగుల నిషిత కు ఢిల్లీలోని బిట్స్ పిలాని లో బీ.ఎస్సీ. సీటు సాధించిందని తెలుసుకున్న బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ నాయకులు ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి తన వంతు 30 వేల ఆర్థిక సాయం ఉన్నత చదువులకు అందిస్తానని, పరామర్శించిన సందర్భంగా ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి మాట ఇచ్చారు. గతంలో ఇచ్చిన మాట మేరకు మంగళవారం రోజున రంగుల భూమేష్ గౌడ్ కూతురు రంగుల నిషిత, వారి కుటుంబ సభ్యులకు ఉప్పులూరు గ్రామ కాంగ్రెస్ నాయకుల ద్వారా ఇచ్చిన మాట మేరకు 30 వేల ఆర్థిక సహాయంను ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి తమ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల ద్వారా అందజేయించి, ఇచ్చిన మాట నిలుపుకోవడం పట్ల సర్వత్ర హర్షతీరేఖాలు వ్యక్తం అవుతున్నాయి. రంగుల భూమేష్ కుటుంబ సభ్యులు సైతం ఆర్థిక సాయం అందజేసిన ముత్యాల సునీల్ కుమార్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కమ్మర్ పల్లి మండల ,గ్రామ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పట్టణంలో పలు సమస్యలను పరిష్కరించాలని కమీషనర్ కు వినతిపత్రం సమర్పించిన సిటిజన్ ఫోరం.



తెలంగాణ కెరటం, ఉమ్మడి మెదక్ జిల్లా, ప్రధాన ప్రతినిధి జూలై 9 మెదక్ జిల్లా కేంద్రంలోని పలు సమస్యల పరిష్కారానికై పాటుపడాలని మెదక్ కమిషనర్ జానకిరామ్ సాగర్ కు సోమవారం మెదక్ సిటిజన్ ఫోరం అధ్యక్షుడు కొండల్ రెడ్డి ఆధ్వర్యంలో పలు సమస్యలను పరిష్కరించాలని వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా కొండల్ రెడ్డి మాట్లాడుతూ వర్షాకాలం సందర్భంగా పట్టణ ప్రజలు తీవ్ర ఇబ్బందులు గురికాకుండా నీరు నిల్వ లేకుండా మోరీలు పరిశుభ్రంగా చేయాలని ఆయన తెలిపారు.ముఖ్యంగా ముఖ్యంగా గుంతలుగా ఉన్న రహదారులన్నిటిని సురక్షితంగా ప్రయాణించేందుకు రహదారులను తీర్చిదిద్దాలని తెలిపారు. అన్ని కాలనీలలో మంచినీటి సరఫరా చేయాలని మిషన్ భగీరథ ద్వారా మంచిదేటిని అందించాలని బోరు ద్వారా అందించే నీటిని వేరువేరుగా అందించాలని తెలిపారు. పట్టణానికి మంచినీటిని సరిపడా చేసే పంప్ హౌస్ వద్ద మురికి నీరు కలవకుండా చూడాలని విజ్ఞప్తి చేశారు. పట్టణము లో గల అన్ని స్మశాన వాటికలతో అన్ని రకాల సదుపాయాలను ఏర్పాటు చేయాలి. చిల్డ్రన్ పార్కులను అందుబాటులో తీసుకురావాలని డబుల్ బెడ్ రూమ్ వద్ద మౌలిక వసతులు కల్పించాలని పట్టణంలో పార్కింగ్ స్థలాలను ఏర్పాటు చేయాలని స్థానిక జూనియర్ కళాశాలలో వాకర్స్ కు లైట్లను ఏర్పాటు చేయాలని పలు సమస్యలను లేక ద్వారా మున్సిపల్ కమిషనర్ జానకిరామ్ కు అందజేశారు. ఈ కార్యక్రమంలో సిటిజన్ ఫోరం సభ్యులు పిడి ఆనందం యాజం నాగభూషణం, జీవరత్నం, బాలేశ్వర్ గౌడ్, నరహరి, దయాసాగర్, నాగరాజు తదితరులు ఉన్నారు.

## త్రిపుల్ ఐటీ విద్యార్థికి ఘన సన్మానం.

తెలంగాణ కెరటం : రాయపోల్ / దౌల్తాబాద్ ప్రతినిధి:జూలై 9: ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటున్న నిరుపేదలకు సీటు సంపాదించడం ఎంతో గొప్ప విషయం అని దౌల్తాబాద్ మండల బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు మల్లేశం పల్లి గ్రామ తాజా మాజీ సర్పంచ్ దార సత్యనారాయణ అన్నారు. మంగళవారం ఆయన మల్లేశం పల్లి గ్రామానికి చెందిన వంశీకి త్రిబుల్ ఐటీ లో సీటు అవడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ విద్యార్థికి ఘనంగా గ్రామస్తులు కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ఎప్పుడూ లేనివిధంగా ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాల లు అభివృద్ధి విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంతో మంచి ఫలితాలు వస్తున్నాయని ఆయన పేర్కొన్నారు. నిరుపేద విద్యార్థులకు ప్రభుత్వ గురుకుల పాఠశాలలు. మోడల్ పాఠశాలలు. ఉన్నత పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థులకు ఎంతో వరంగా మారిందన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుకున్న పేద విద్యార్థులు నేడు ఉన్నత స్థాయిలో ఉన్న విషయాన్ని నేటితరం విద్యార్థులు గుర్తు చేసుకుని వారిని ఆదర్శంగా తీసుకొని విద్యారంగంలో ముందుండాలని ఆయన పిలుపునిచ్చారు. కార్పొరేట్ కళాశాలకు దీటుగా కూడా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మెరుగైన విద్యా బోధన జరుగుతుందని. కేవలం దౌల్తాబాద్ లోనే మూడు జూనియర్ కళాశాలలు ఉండడంతో ఉత్తీర్ణత శాతం ప్రతి సంవత్సరం పెరుగుతుందన్నారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు అన్ని రంగాల్లో ప్రభుత్వం తగిన పెద్దపీట వేయడంతో విద్యార్థులు ప్రైవేట్ గా ప్రభుత్వ పాఠశాలలో ఉత్తీర్ణత సాధిస్తూ.. త్రిబుల్ ఐటీ కి ఎంపీ కావడం పట్ల ఆయన హర్షణ వ్యక్తం చేశారు.



## ఉపాధిహామీ కూలీలకు డబ్బులు వెంటనే చెల్లించాలి.



తెలంగాణ కెరటం మద్దూరు ప్రతినిధి జులై(9). మద్దూరు మండలంలోని పలు గ్రామాల్లో జాతీయ ఉపాధి హామీ పని చేసి గత మూడు నాలుగు నెలలు గడుస్తున్న కూలీలకు డబ్బులు రావడం లేదని బహుజన్ సమాజ్ పార్టీ మండల అధ్యక్షుడు పాకాల ఇసాక్ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అధికారులను ఫీల్డ్ అసిస్టెంట్ లను అడిగితే పై నుండే డబ్బులు రావడం లేదు మేమేం చేయాలి అని సమాధానం ఇస్తున్నారు. అలాగే ఒక్కొక్కరు 90 నుండి [redacted]లు పని చేస్తే వారి పని దినాలను [redacted] మాస్టర్లలో ఫీల్డ్ అసిస్టెంట్లు పని దినాల రోజులను సరిగ్గా చూపించడం లేదు కూలీలు ఎన్ని వారాలు పని దినాలు చేస్తే అన్ని వారాల మాస్టర్లు ఫీల్డ్అసిస్టెంట్లు కొట్టించడం లేదని అన్నారు. దయచేసి ప్రభుత్వం వెంటనే ఉపాధి హామీ కూలీల డబ్బులు విడుదల చేయాలని అన్నారు.లేని పక్షంలో రెండు మూడు రోజుల్లో ఉపాధి హామీ కూలీలను అందరినీ ఏకం చేసి ఎంపీడీవో కార్యాలయం ముందు ఉపాధి హామీ కార్యాలయం ముందు ధర్నా చేపట్టడం జరుగుతుందని ఈ సందర్భంగా వారు తెలియజేశారు.

# ముత్తంపేట్ కంకర క్రేషర్ యజమాన్యాలపై చర్యలు తీసుకునే నాధుడు లేడా?

- కంకర లారీలతో ప్రాణాలు పోతున్న పట్టించుకోరేంటి..
- రెండు మండల ప్రజల ప్రాణాలతో చెలగాటం..









తెలంగాణ కెరటం జులై 09: కౌటాల : ముత్తంపేట్ కంకర క్రేషర్ లారీలు అధిక లోడుతో పాటు అత్యధిక వేగంతో అడ్డు అదుపు లేకుండా వెళుతూ కౌటాల,చింతలమానేపల్లి మండలాల ప్రజల ప్రాణాలను గడగడలాడిస్తున్న లారీలు. లారీల ప్రమాదంలో ఎన్నో ప్రాణాలు గాలికి వదిలేసిన కూడా ఈ క్రెషర్ యజమానుల పై చట్టపరమైన చర్యలు తీసుకునే నాధుడు లేడని ప్రజలు తీవ్రంగా ఖండిస్తున్నారు కేసర్లతో ప్రజల ప్రాణాలు పోతున్న ప్రభుత్వం ఎందుకు పట్టించుకోవడంలేదని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. క్రేసర్ ల నుంచి వచ్చే దుమ్ము, ధూళి వల్ల చుట్టుపక్కల భూములు గల రైతులు వ్యవసాయం చేయడానికి తీవ్ర అస్వస్థతకు గురికావడంతో పాటు అనారోగ్యంతో బాధపడు తున్నారు. ఎంతోమంది రైతులు ఈ దుమ్ము, ధూళిని తట్టుకోలేక వ్యవసాయాన్నె వదిలేసి కూలీ పనికి వెళ్తున్న రైతులు. భూమి ఉన్న వ్యవసాయం చేయలేని పరిస్థితి. ఇది ఇలా ఉండగానే అధిక లోడుతో వెళ్తున్న లారీ డ్రైవర్ నిర్లక్ష్యం వలన ప్రమాదంతో రెండు మండలాల నుంచి ఎన్నో ప్రాణాలు గాలిలో కలిసిపోతున్న పోలీస్ అధికారులతో పాటు రాజకీయ నాయకులు, అధికారులు రాజకీయ అండదండలతో పోయిన ప్రాణాలు మళ్ళీ తిరిగి వస్తాయా అని బాధిత కుటుంబాలకు నచ్చజెప్పి ఎంతో కొంత ఆర్థిక సాయం ముట్టజెప్పి చేతులు దులుపు కుంటున్న అధికారులు. ఇదంతా కంకర క్రేసర్ల యజమాన్యాల వలనే తెలంగాణ ప్రభుత్వం యంత్రాంగం పట్టించుకోవడం లేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆంధ్ర రాష్ట్రం నుంచి తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ కూడా సిర్పూర్ నియోజకవర్గంలో మాత్రం ఆంధ్ర పెతనం నడుస్తుందని, ఆంధ్ర వాళ్ళకే రేవంత్ రెడ్డి సర్కార్ ఎక్కువగా ప్రియారిటి ఇస్తున్నారని ఇప్పటికైనా రేవంత్ రెడ్డి సర్కార్ ఆంధ్రోళ్ల వ్యాపారుల పై స్పందించి మా రెండు మండలాల ప్రజలకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

**నేడు పశువులు బలి.. రేపు మనిషి బలైన పట్టించుకోరా..**

చింతలమానేపల్లి మండలంలోని కర్జవెల్లి గ్రామంలో మంగళవారం ఉదయం వెళుతున్న అధిక లోడుతో పాటు అత్యధిక వేగంతో వెళుతున్న లారీ రోడ్డు పక్కన లేకదుడ పైనుంచి తీసుకెళ్లడం.. లేగ దూడ అక్కడికక్కడే మృతి చెంది. మండే భాగం వేరు వేరు కావడంతో కంకర యజమానులపై గ్రామస్తులు తీవ్రంగా ఖండిస్తున్నారు. ఈ లారీలను వేరే దారికి మల్లించకపోతే రెండు మండలాల ప్రజలు రేవంత్ సర్కారుపై ఒత్తిడి తీసుకొని వస్తామని ప్రజలు హెచ్చరించారు.
ఓ

# ప్రతి కార్యకర్త స్థానిక సంస్థల ఎన్నికలల్లో సత్తాచట్టా

- మెదక్ లో డబ్బు సంచులతో వంచిన ఓటర్లు మాత్రం కేవలం పని చేసే వారికీ మాత్రమే పట్టం కట్టారు
- మెదక్ గడ్డ మీద బీజేపీ జెండా ఎగరవేయడానికి పని చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపిన
- మెదక్ ఎంపీ మాధవనేని రఘునందన్ రావు





దుబ్బాక:జూలై09,(తెలంగాణ కెరటం): అలె నరేంద్ర తరువాత మెదక్ గడ్డ మీద బీజేపీ జెండా ఎగరవేయడానికి ప్రతి ఒక్కరు పనిచేశారని వారికి నా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపుతున్నాని మెదక్ ఎంపీ మాధవనేని రఘునందన్ రావు అన్నారు.మెదక్ లో డబ్బు సంచులతో వంచిన ప్రజలు కేవలం పని చేసే వారికీ మాత్రమే పట్టం కట్టారని ఎంపీ మధవనేని రఘునందన్ రావు అన్నారు. సిద్ధిపేట జిల్లా దుబ్బాక పట్టణంలో మంగళవారం రోజున ఏర్పాటు చేసిన ఓటర్ మహాశాయుల కృతజ్ఞత సభకు ముఖ్య అతిథిగా మెదక్ ఎంపీ మధవనేని రఘునందన్ రావు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎంపీ మధవనేని రఘునందన్ రావు మాట్లాడుతూ, దుబ్బాక ప్రజలు నా శ్వాస అని అన్నారు.మెదక్ ఎంపీ గా బీజేపీ పార్టీ నుండి తమను ప్రజలు భారీ మెజార్టీతో గెలిపించారన్నారు.మెదక్ లో ఓటర్లు డబ్బులకు లొంగకుండా పనిచేసే వారికి పట్టం కట్టరన్నారు.ప్రతి కార్యకర్త స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తాచట్టాలని నాయకులకు,కార్యకర్తలకు ఎంపీ పిలుపించారు.రాష్ట్ర ప్రభుత్వం మీద మెదక్ ఎంపీ మండిపడ్డారు.స్థానిక సంస్థఎన్నికల జరుపడానికి సీఎం కు శాతకావడం లేదన్నారు.ప్రతి ఒక్కరు తమ ఆత్మ విశ్వాసాన్ని కోల్పోవద్దు అన్నారు.ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజలకు ఏ ఆపద వచ్చిన ఏ అవసరం ఉన్న తమ ఎంపీ కార్యాలయంకు గాని తమకు గాని ఫోన్ ద్వారా తెలిజేస్తే తమ సమస్యలను వెంటనే పరిష్కరిస్థనన్నారు.
నా గెలుపు కోసం అహర్నిశలు కృషి చేసిన జర్నలిస్ట్ సోదరులకు కృతజ్ఞతలు తెలియజేశారు.అనంతరం దుబ్బాక పట్టణంలోని ఉన్న ఆయా కుల సంఘుల సభ్యులు మెదక్ ఎంపీ గా గెలిచి మొదటి సరిగా దుబ్బాకకు వచ్చిన సందర్భంగా కుల సంఘుల నాయకులు మెదక్ ఎంపీ మధవనేని రఘునందన్ రావు కు గజమాలలు వేసి శాలువలతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో దౌల్తాబాద్ మండలంలో తాహసిల్దార్ కి మెమోరండం



తెలంగాణ కెరటం వికారాబాద్ జిల్లా క్రైమ్ ప్రతినిధి (జులై09): రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు రాష్ట్ర కిసాన్ మోర్చా అధ్యక్షులు కొండపల్లి శ్రీధర్ రెడ్డి అన్న సూచన మేరకు దౌలతాబాద్ మండల కేంద్రంలో తహసిల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. 1) కాంగ్రెస్ ప్రభుత్వం తన మేనిఫెస్టోలో పేర్కొన్నటువంటి రైతులకు ఇచ్చిన అన్ని హామీలు బేషరతుగా అమలు చేయాలని బిజెపి డిమాండ్ 2) రైతులకు రెండు లక్షల రుణమాఫీ వెంటనే అమలు చేయాలని బిజెపి డిమాండ్ 3) రైతు బంధు ఎకరాకు 15 వేల రూపాయలు ఇస్తామన్న ఆమెని వెంటనే అమలు చేయాలని బిజెపి డిమాండ్ 4)వ్యవసాయ కూలీలకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీని సంవత్సరానికి 12000 సంవత్సరానికి వెంటనే అమలు చేయాలి బిజెపి డిమాండ్ 5) తెలంగాణలో ప్రధానమంత్రి పంట భీమ యోజనను వెంటనే అమలు చేయాలి బిజెపి డిమాండ్ ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు సతీష్ ముదిరాజ్, కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి పాండురంగం, బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు మోహన్ రెడ్డి, బిజెపి నాయకులు, రాజశేఖర్, కృష్ణ, అంజన కుమార్, దత్తు రాములు, వెంకట్ నాయక్, ధర్యా నాయక్, రామకృష్ణ బిజెపి కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

# మోటార్ సైకిల్లు దొంగలించిన నేరస్తుని అరెస్టు చేసిన టూ టౌన్ ఇన్స్పెక్టర్ ఉపేందర్




తెలంగాణ కెరటం, సిద్దిపేట జిల్లా క్రైమ్ ప్రతినిధి: నాలుగు మోటార్ సైకిల్ స్వాధీనం విలువ 1,75,000/- నేరస్తుని వివరాలు పబ్బోజు రమేష్ తండ్రి యాదగిరి, వయస్సు 36సంవత్సరాలు, గ్రామం మర్పడ్గ, మండలం కొండపాక, జిల్లా సిద్దిపేట. టూ టౌన్ ఇన్స్పెక్టర్ బి. ఉపేందర్ కేసు వివరాలు తెలియపరుస్తూ ఫిర్యాది టి. శ్రీనివాస్ తండ్రి లక్ష్మయ్య శ్రీనివాస్ నగర్, సిద్దిపేట అతను తన యొక్క మాస్ట్రో బ్లూ కలర్ స్కూటీ నెంబర్ %టూ09జుజు%-5206 తన ఇంటి ముందు పెట్టగా రాత్రి 11 సమయమున ఎవరో గుర్తుతెలియని దొంగలు దొంగలించుకుని పోయినారని ఫిర్యాది దరఖాస్తు ఇవ్వగా టూ టౌన్ ఇన్స్పెక్టర్ కేసు నమోదు చేసి పరిశోధన ప్రారంభించారు. కేసు పరిశోధనలో భాగంగా టూ టౌన్ ఇన్స్పెక్టర్ మరియు సిబ్బందితో కలిసి ఈరోజు రంగీలా దాబా వద్ద వాహనాలు తనిఖీ చేయుచుండగా పై నేరస్థుడు పోలీసులను చూసి మోటార్ సైకిల్ తో పారిపోవడానికి ప్రయత్నించగా పట్టుకొని విచారించగా మోటార్ సైకిల్ దొంగతనం చేసినానని ఒప్పుకున్నాడు. పై నేరస్తుడు జల్సాలకు డబ్బులు లేనందున దొంగతనం చేసి డబ్బులతో జల్సాలు చేయవచ్చని నిర్ణయించుకుని 2023 సంవత్సరంలో సిద్దిపేట వన్ టౌన్ మూడు బైకులు మరియు టూ టౌన్ ఏరియాలో ఒక బైకు దొంగతనం చేసి గతంలో అరెస్టు చేయగా జైలుకు పోయి వచ్చినాడు. రెండు వారాల క్రితం కరీంనగర్ వెళ్లి అక్కడ హౌసింగ్ బోర్డ్ కాలనీ నందు ఇంటిముందు పార్కు చేసిన ఒక మోటార్ సైకిల్ ని దొంగతనం చేసినాడని, సిద్దిపేట పట్టణం శ్రీనివాస్ నగర్ కాలనీలో ఒక ఒంటి ముందు ఉన్న స్కూటీ మాస్ట్రో వాహనాన్ని దొంగలించినాడని, తరువాత చేర్యాల పట్టణంలో ఒక ఇంటి ముందు పార్కు చేసి ఉన్న స్ప్లెండర్ ప్లస్ వాహనాన్ని దొంగలించినాడని, తరువాత రాయపోల్ మండలం అంకిరెడ్డిపల్లి గ్రామంలో ఒక ఇంటి ముందు పార్కు చేసిన పల్సర్ వాహనాన్ని దొంగలించినానని తెలిపినాడు పై నేరస్థుడు దాచిపెట్టిన చెట్లలో పడవేసిన నాలుగు మోటర్ సైకిల్ లను స్వాధీనం చేసుకుని పై నిందితున్ని ఇన్స్పెక్టర్ ఉపేందర్ అరెస్టు చేసి జ్యుడీషియల్ రిమాండ్ కు పంపించడం జరిగింది. మోటార్ సైకిల్ దొంగను చాకచక్యంగా పట్టుకుని నాలుగు వాహనాలను స్వాధీనం చేసుకున్నందుకు టూ టౌన్ ఇన్స్పెక్టర్ ఉపేందర్, కానిస్టేబుళ్లు ప్రశాంత్ రెడ్డి, లింగము లను సిద్దిపేట ఏసిపి మధు,అభినందించారు.

# రంగనాయక సాగర్ పై బైక్ రైడ్ చేసిన వ్యక్తుల అరెస్టు



తెలంగాణ కెరటం, సిద్దిపేట జిల్లా క్రైమ్ ప్రతినిధి: అరెస్ట్ చేసిన చిన్నకోడూర్ ఎస్ఐ బాలకృష్ణ నిందితుల వివరాలు 1 కొత్తపల్లి పవన్ తండ్రి లక్ష్మయ్య, వయస్సు 19 సంవత్సరాలు. 2 రాజమోని ప్రణీత్ తండ్రి యెల్లయ్య, వయసు 22 సంవత్సరములు, ఇద్దర నివాసం ప్రశాంత్ నగర్ సిద్దిపేట. 3 ఆడెపు సాయి కృష్ణ తండ్రి బాలకిషన్, వయస్సు 19 సంవత్సరములు, గణేష్ నగర్ సిద్దిపేట పట్టణం. పై ముగ్గురు నిందితులు రెండు రోజుల క్రితం రంగనాయక సాగర్ ప్రాజెక్టు పై ఒళ్ళు గగుర్పొడిచేలా బైకు రైడ్ చేస్తూ ఇతర వాహనదారులను భయభ్రాంతులకు గురిచేసినారని ఫిర్యాదు రాగా పై ముగ్గురు నిందితులపై కేసు నమోదు చేసి పై ముగ్గురు నిందితులను ఈరోజు అరెస్టు చేసి వాహనాన్ని సీజ్ చేయడం జరిగిందని చిన్నకోడూర్ ఎస్ఐ బాలకృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు రంగనాయక సాగర్ ప్రాజెక్టు మరియు పరిసర ప్రాంతాలలో ఎవరైనా బైక్ రైడింగ్ చేస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రంగనాయక సాగర్ ప్రాజెక్టు పరిసర ప్రాంతాలలో సీసీ కెమెరాలు నిఘాను పటిష్టం చేయడం జరిగిందన్నారు.

# సైబర్ మోసగాళ్లపట్ల అప్రమత్తంగా ఉండాలి



తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి జులై 9: కామారెడ్డి పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో కాలేజీ గ్రౌండ్ లో విద్యార్థులకు సైబర్ క్రైమ్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఎంతోమంది సైబర్ క్రైమ్ కి గురవుతున్న సంగతి తెలిసిందే వాటిలో యువతి యువకులు చాలా వరకు మోసపోతున్నారు అందువలన యువకులకు సైబర్ నేరగాల పట్ల అప్రమత్తంగా ఉండాలని అవగాహన కార్యక్రమం చేపట్టడం జరిగింది అని కామారెడ్డి పట్టణ పోలీసులు తెలిపారు.

# సైబర్ మోసగాళ్లపట్ల అప్రమత్తంగా ఉండాలి



తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి జులై 9: కామారెడ్డి పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో కాలేజీ గ్రౌండ్ లో విద్యార్థులకు సైబర్ క్రైమ్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఎంతోమంది సైబర్ క్రైమ్ కి గురవుతున్న సంగతి తెలిసిందే వాటిలో యువతి యువకులు చాలా వరకు మోసపోతున్నారు అందువలన యువకులకు సైబర్ నేరగాల పట్ల అప్రమత్తంగా ఉండాలని అవగాహన కార్యక్రమం చేపట్టడం జరిగింది అని కామారెడ్డి పట్టణ పోలీసులు తెలిపారు.

# సోషల్ మీడియాలో ఫ్యామిలీకి సంబంధించిన ఫోటోలు పోస్ట్ చేయవద్దు




తెలంగాణ కెరటం, సిద్దిపేట జిల్లా క్రైమ్ ప్రతినిధి: డిపి గా కూడా పెట్టుకోవద్దు డిపి గా పెట్టుకుంటే ఆ ఫోటోకు లాక్ చేయండి

**పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ:**
ఈ మధ్యకాలంలో చాలామంది ఫ్యామిలీ ఫోటోలు పిల్లల ఫోటోలు సరదాగా సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తున్నారు, సైబర్ నేరగాళ్లు హాక్ చేసి రకరకాలు గా వాడుకుంటున్నారు, జాగ్రత్త . తల్లి కూతుళ్ళ అనుబంధం పై కొందరు యూట్యూబర్లు చేసిన అసభ్య కామెంట్స్ పై దేశవ్యాప్తంగా చర్చ జరుగుతున్న విషయము అందరికీ తెలిసిందే, మీ పిల్లల కుటుంబ సభ్యుల ఫోటోలు సోషల్ మీడియాలో పోస్ట్ చేయడం ఎన్నో అనర్ధాలకు దారితీస్తుందని. ఫోటోలకు ప్రైవసీ ఏర్పాటు చేసుకోవాలని, కొన్ని కొన్ని సందర్భాలలో మీ స్నేహితులు మరియు సన్నిహితులు మనకు పడిరానివారు వాటిని దుర్వినియోగం చేసే ప్రమాదం ఉందని. ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా బాధ్యతగా ఉండాలని పోలీస్ కమిషనర్ డాక్టర్ బి అనురాధ ఒక ప్రకటనలో తెలిపారు.

# నేలలో సేంద్రియ కర్భన పదార్థం పెంచండి.



తెలంగాణ కెరటం, ఉమ్మడి మెదక్ జిల్లా, ప్రధాన ప్రతినిధి జులై 9: మోతాదుకు మించి రసాయన ఎరువులు వాడటం ఎక్కువసార్లు భూమిని దున్నడం,పంట వ్యర్థాలను కాల్చడం ,ట్రాక్టర్ కేజీ వీల్ తో లోతుగాదమ్ము చేయడం,సరైన పద్ధతిలో నీటిపారుదల వ్యవస్థ ఏర్పాటు చేయకపోవడం, పంటల మార్పిడి చేయకపోవడం వంటి కారణాల చేత నేలలో సేంద్రీయ కర్బన పదార్థం తగ్గిపోతుంది సేంద్రియ కర్బన పదార్థం తగ్గడం వల్ల పంటకు మేలు చేసేటువంటి సూక్ష్మజీవులు మరియు వానపాముల సంతతి తగ్గిపోవడం వల్ల పంటల దిగుబడి గణనీయంగా తగ్గుతుంది నేల చౌడబారుతుంది. నీటిని నిలుపుకొని ఉంచుకునే శక్తి తగ్గుతుంది ఇవన్నీ దృష్టిలో ఉంచుకొని వ్యవసాయ శాఖ రైతులకు సేంద్రీయ కర్బన పదార్థం పెంపుపై అవగాహన కల్పిస్తుంది. అందులో భాగంగా 60 శాతం సబ్సిడీపై పచ్చిరొట్ట విత్తనాలను అందజేస్తూ పచ్చి రొట్ట విత్తనాలను నాటడం ద్వారా పచ్చిరొట్ట పంటలను పెంచడం వాటిని కలియ దున్నడం వల్ల కలిగే లాభాలను రైతులకు అవగాహన కల్పిస్తుంది. ఇందులో భాగంగా మంగళవారం రామయంపేట మండలం కాట్రియాల గ్రామంలో పచ్చిరొట్ట పంటలైనటువంటి జీలుగా క్షేత్రాన్ని మండల వ్యవసాయ అధికారి రాజ్ నారాయణ సందర్శించడం జరిగింది.
ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి మాట్లాడుతూ జీలుగా జనుము వంటి పంటలను భూమిలో విత్తి 40 నుండి 45 రోజుల తర్వాత వాటిని కలియ దున్ని నట్లయితే ఒక ఎకరాకు 12 టన్నుల పచ్చి రొట్ట సేంద్రియ ఎరువు భూమిలో కలుస్తుంది ఈ విధానం ద్వారా భూమిలో సేంద్రీయ కర్బన పదార్థం పెరుగుతుంది. పంటకు మేలు చేసేటువంటి సూక్ష్మజీవుల మరియు వానపాముల సంతతి పెరగడం వల్ల నేల సారవంతం అవుతుంది అదేవిధంగా పచ్చిరొట్ట పంటలైనటువంటి జీలుగా జనుము వేళ్లలోని బుడిపెల ద్వారా గాలిలోని నత్రజని ని నేలలో నిక్షిప్తం చేయడం ద్వారా రసాయన ఎరువుల వాడకం తగ్గుతుంది. రసాయన ఎరువుల వాడకం తగ్గడం ద్వారా రైతులకు పెట్టుబడి ఖర్చులు తగ్గి ఆదాయం పెరిగే అవకాశం ఉంది.అదేవిధంగా నీటిని నిలుపుకునే శక్తి పెరుగుతుంది సేంద్రీయ కర్బన పదార్థం పెంచడం వల్ల నేల కోతకు గురికాకుండా అరికడుతుంది. మరియు భూమిలో భూ భౌతిక రసాయన మార్పుల వల్ల పంట యొక్క వేర్లు లోతుగా చొచ్చుకొని పోయి అందుబాటులో లేనటువంటి పోషకాలను అందుబాటులోనికి అయ్యేవిధంగా సేంద్రియ కర్బన పదార్థం ఉపయోగపడుతుంది. ఈ ప్రక్రియ ద్వారా పంట దిగుబడి పెరిగి రైతుకు ఆదాయం పెరుగుతుంది.ఇది పప్పు జాతి పంట కాబట్టి వరి వేసేటువంటి రైతులు ఈ పంటను వేసుకున్నట్లయితే పంట మార్పిడి కూడా జరుగుతుంది పంట మార్పిడి జరగడం వల్ల వరి పంటలో వచ్చేటువంటి చీడపీడలు తెగులు ఉధృతి తగ్గి వీటిని నివారించుకునేటువంటి పురుగుమందులు తెగులు మందులపై ఖర్చు రైతుకు కలిసి వస్తుంది కాబట్టి రైతులు తప్పనిసరిగా సేంద్రియ కర్బన పదార్థం పెంచే విధంగా పచ్చిరొట్ట పంటలను పెంపకం ,పంటల మార్పిడి, చెరువు నల్ల మట్టిని తోలడం, తక్కువసార్లు దున్నడం మోతాదుకు మేరకే రసాయన ఎరువుల వాడకం సరైన సమయంలో నీటిపారుదల ఏర్పాటు చేసుకోవడం వంటి చర్యలు చేపట్టినట్టయితే సేంద్రియ కర్బన పదార్థం పెంపొందించే అవకాశం ఉంది. సేంద్రియ కర్బన పదార్థం పెరగడం ద్వారా ఎరువుల వినియోగ సామర్థ్యం పెరిగే అవకాశం ఉన్నందున రైతులు తప్పనిసరిగా పచ్చిరొట్ట పంటలను పెంచి 40-45 రోజుల తర్వాత కలియ దున్నాలి,నేలలో కలియ దున్నేటప్పుడు సింగిల్ సూపర్ ఫాస్పేట్ 100 కేజీలు లేదా వేస్ట్ డీకంపోజర్ ద్రావణాన్ని 200 లీటర్ల నీటిలో వారం రోజులపాటు మాగబెట్టి పచ్చిరొట్ట పంటలను కలియ దున్నెటప్పుడు చల్లుకున్నట్లయితే ఈ పచ్చిరొట్ట ఎరువు తొందరగా కుళ్ళిపోయి భూమిలో సేంద్రీయ కర్బన పదార్థం పెరిగే అవకాశం ఉంది.ఈ కార్యక్రమంలో రైతులు, వ్యవసాయ విస్తీర్ణాధికారి సాయి కృష్ణ పాల్గొన్నారు.

# చేనేత కార్మికుల సమస్యలను ప్రధాని దృష్టికి తీసుకెళ్లి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా





దుబ్బాక:జూలై09,(తెలంగాణ కెరటం): సిద్దిపేట జిల్లా దుబ్బాక పట్టణంలోని పద్మశాలి భవన్ లో పద్మశాలి సమావేశంలో పాల్గొన్నారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు.మెదక్ ఎంపీ రఘునందన్ రావు ఎంపీగా గెలిచి మొదటిసారిగా దుబ్బాక వచ్చిన సందర్భంలో రఘునందన్ రావుకి శాలువ కప్పి గజమాలలతో సన్మానం చేసిన చేనేత కార్మికులు. అనంతరం పద్మశాలి భవనంలో చేనేత కార్మికుల సమస్యల గురించి ఎంపీ కి [redacted]

తీసుకెళ్తానని దుబ్బాక నుండి పదిమంది చేనేత సభ్యులను తీసుకెళ్లి చేనేత కార్మికుల సమస్యల వారి నేసే వస్త్రాలపై ప్రధాని దృష్టికి తీసుకెళ్లి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు మోహన్ రెడ్డి ,రాష్ట్ర నాయకులు అంబటి బాలేష్ గౌడ్, మున్సిపల్ అధ్యక్షులు సుభాష్ రెడ్డి, పద్మశాలి సమాజం అధ్యక్షులు గాజుల తిరుపతి, ఉపాధ్యక్షులు ధ్యానంపల్లి రవి, ప్రధాన కార్యదర్శి పుట్ట శంకర్, సహాయక [redacted]

# ప్రభుత్వం నిషేధించిన 16,680 వేల రూపాయల విలువ గల గుట్కాలు స్వాధీనం



తెలంగాణ కెరటం,సిద్దిపేట జిల్లా క్రైమ్ ప్రతినిధి: ప్రభుత్వం నిషేధించిన వివిధ రకాల గుట్కా ప్యాకెట్లలి, వీటి విలువ సుమారు 16,680/- రూపాయలు పట్టుకున్న సిద్దిపేట టాస్క్ ఫోర్స్ మరియు సిద్దిపేట టూ టౌన్ పోలీసులు సిద్దిపేట టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో కే సంతోష్ సిద్దిపేట పట్టణం పటేల్ పుర తన ఇంటిలో ప్రభుత్వం నిషేధించిన వివిధ రకాల గుట్కా ప్యాకెట్లు కలిగి ఉన్నాడని అమ్మదగిన సమాచారంపై సిద్దిపేట టాస్క్ ఫోర్స్ అధికారులు సిబ్బంది సిద్దిపేట టూ టౌన్ పోలీసులు కలసి వెళ్లి ఇంటిలో తనిఖీలు చేయగా ప్రభుత్వం నిషేధించిన వివిధ రకాల గుట్కా ప్యాకెట్లు కాటన్ బాక్సులలో ప్యాక్ చేసి ఉన్నవి మొత్తం గుట్కా ప్యాకెట్ల విలువ 16,680/- గలవి పట్టుకున్నారు. సిద్దిపేట టూ టౌన్ పోలీసులు కేసు నమోదు చేసి పరిశోధన ప్రారంభించారు. ఈ సందర్భంగా టాస్క్ ఫోర్స్ పోలీస్ అధికారులు, మాట్లాడుతూ పోలీస్ కమిషనర్ ఆదేశానుసారం జిల్లాలో ఎక్కడైనా ప్రభుత్వ అనుమతి లేకుండా ఇసుక, పిడిఎస్ రైస్ అక్రమ రవాణా చేసిన నిల్వ ఉంచిన, చట్ట ప్రకారం కేసులు నమోదు చేసి చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జూదం, గ్యాంబ్లింగ్ చట్ట వ్యతిరేక కార్యక్రమాలపై ప్రభుత్వం నిషేధించిన గుట్కాలపై పటిష్టమైన నిఘా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. గ్రామాలలో,పట్టణాలలో ఇసుక, అక్రమ రవాణా చేసిన, పిడిఎస్ రైస్ అక్రమంగా దాచిపెట్టిన రవాణా గ్యాంబ్లింగ్, పేకాట, ప్రభుత్వం నిషేధించిన గుట్కాలు కలిగి ఉన్నా రవాణా చేసిన మరిఏదైనా చట్ట వ్యతిరేకమైన కార్యక్రమాలు ఎవరైనా నిర్వహిస్తున్నట్లు తెలిస్తే సిద్దిపేట టాస్క్ ఫోర్స్ అధికారులకు సమాచారం అందించాలని సూచించారు. సమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు.

# రైతులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు పరచాలి

**– బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి కరివేద మహిపాల్ రెడ్డి**




తెలంగాణ కెరటం బెజ్జంకి మండలం జులై 09 : కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను వెంటనే అమలు పరచాలని, ప్రభుత్వం ఏర్పడి ఎనిమిది నెలలు గడుస్తున్న ఇప్పటి వరకు కూడా రైతులకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం నెరవేర్చడం లేదని బీజేపీ కిసాన్ మోర్చా పిలుపు మేరకు మంగళవారం రోజున బీజేపీ మండల పార్టీ అధ్యక్షులు కొలిపాక రాజు ఆధ్వర్యంలో, బెజ్జంకి తహశీల్దార్ శ్రీనివాస్ రెడ్డి కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా హాజరైన బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి కరివేద మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ తన మేనిఫెస్టోలో చెప్పిన విధంగా ఎలాంటి ఆంక్షలు లేకుండా రైతులకు రెండు లక్షల రూపాయలు వ్యవసాయ రుణాన్ని బేషరతుగా మాఫీ చేయాలని, రైతు భరోసా పేరుతో సాగు చేస్తున్న ప్రతి ఎకరాకు రెండు పంటలకు పదిహేను వేల రూపాయలు అందించాలని, కౌలు రైతులకు కూడా ప్రభుత్వం ఇస్తానన్న పదిహేను వేల రూపాయలు ఆర్థిక సహకారం అందించాలని, వ్యవసాయ కూలీలకు నెలకు వెయ్యి చొప్పున సంవత్సరానికి పన్నెండు వేల రూపాయలను ఇస్తూ, రాష్టంలో ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన వెంటనే అమలు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బుర్ర మల్లేశం, దొమ్మటి రాములు, ముస్కె మహేందర్, కొత్తపేట రాంచంద్రం, పట్టణ అధ్యక్షులు సంగ రవి, వేముల శంకర్, గంప రవి కుమార్, శీలం వెంకటేశం, ఒగ్గు కనకయ్య, రాజిరెడ్డి, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# ఇంటిపరిశరప్రాంతాలలో నీరు నిల్వలేకుండ చాడాలి: డిప్యూటి డిఎంహెచ్ఓ శ్రీనువాస్







తెలంగాణ కెరటం జులై 09 దర్మపురి నియ్జెకవర్గ ప్రథినిది: వర్షకాలం వర్షలా కారణంగా ఇంటిపరిశర ప్రదేశాలలో మురికినీరు నిల్వఉండకుండ చాడాలని డిప్యూటి డిఎంహెచ్ఓ డాక్టర్ నీలరపు శ్రీనువాస్ అన్నారు మంగళవారం డ్రైడే సందర్భంగా జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండల ప్రాథమిక వైద్యఆరోగ్యకేంద్రం ను ఎంపిడిఓ రవీందర్ రెడ్డి తో కలిసి ఆయన విజిట్ చేశారు ఈ సందర్బంగా ఆరోగ్యకేంద్రంలో మలేరియ డెంగ్యూ కిట్లను వెరిపైచేసినారు మలేరియా డెంగ్యూ, జ్వర ట్యాబ్లెట్స్ స్టాక్ ను పరిశీలించారు డైలి బ్లెడ్ శ్యాంపిల్స్ కిట్ల స్టాకును వైరిపై చేసి డైలి జ్వరంతో వచ్చె బ్లెడ్ శ్యాంపిల్ కిట్లను తెలంగాణ డయాగ్నిస్టిక్ లో పరీక్షకు పంపియాలని తెలిపారు ఈ డ్రైడే సందర్బంగా డిప్యూటి డిఎంహెచ్ఓ శ్రీనువాస్ ఎంపిడీఓ రవీందర్ రెడ్డిలు స్తానిక వైద్య ఆరోగ్య కేంద్రం పరిది లోని గ్రామపంచాయితీలను విజిట్ చేసి నీరు నిల్వ ఉన్న ప్రదేశాలను గుర్తించి నీరునిల్వలేకుండ చూడాలని గుంతలా కారణంగా నీరునిల్చి నీటికారణంగా మలేరియ, డెంగ్యూ కారక దోమలు తయారు అవుతాయని లార్వ వ్యూపాల వెన్నదటి దశలోనే నిర్ములించాలని గ్రామస్తులకు అవగహన కల్పించారు నీరు నిల్వకుండ చర్యలు తీసుకోవాలని అందుకె ప్రతి మంగళ శుక్రవారం డ్రైడే నిర్వహించుకోవాలని పేర్కొన్నారు ఈ సందర్బంగా కొన్ని ప్రదేశాలలో ఆయిల్ బాల్స్ వేయించారు గ్రామపంచాయితీ సిబ్బందిచే శ్యానిటేషన్ చేయించి బ్లీచింగ్ పౌడర్ వేయించారు అనంతరం మండలంలోని కుమ్మరిపల్లి కస్తూరి భా బాలికల విద్యాలయంకు వెల్లి పరిశరప్రదేశాలను గమనించి నీరునిల్వలేకుండ చూడాలని తెలిపారు ఈ సందర్బంగా విద్యార్థినిలకు మలేరియ డెంగ్యూ జ్వరాల వ్యాప్తిగురించి తీసుకోవసినా చర్యలగురించి అవగహనం కల్పించారు ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ రవీందర్ రెడ్డి ఎంపిఓ జక్కుల శ్రీనువాస్ మలేరియ అదికారి ఏఎన్ఎం జయప్రద కమ్యూనిటి హెల్త్ ఆపీసర్ పి జెగనాథం పంచాయితీ కార్యదర్శి గ్రామపంచాయితీ కార్యలయ సిబ్బంది స్తానిక వైద్య ఆరోగ్య కేంద్రం సిబ్బంది గ్రామస్తులు తదితరులు పాల్గోన్నారు

# రాష్ట్ర ప్రజలను మభ్య పెడుతూ, మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం




తెలంగాణ కెరటం బెజ్జంకి మండలం జులై 09 : ప్రజా పాలన అని చెప్పి ప్రజలను, నిరుద్యోగులను మభ్య పెడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మోసం చేస్తున్నారని బిఆర్ఎస్ సోషల్ మీడియా అధ్యక్షులు బండిపెల్లి సతీష్ గౌడ్ అన్నారు. ఆరు గ్యారంటీ లు అని చెప్పి అమలు చేయకుండా, కాలయాపన చేస్తూ, నిరుద్యోగుల బాధలు పట్టించుకోకుండా వారిని నిర్బంధిస్తూ, రాక్షస పాలన చేస్తున్నారని, ఇలాగే కొనసాగితే ప్రజలు తిరగబడే రోజులు దగ్గరలోనే ఉన్నాయని, బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రజల పక్షాన, నిరుద్యోగులతో కలిసి ప్రజా ఉద్యమాలు చేస్తామని సతీష్ హెచ్చరించారు.

## మెదక్ ఎంపీ మధవనేని రఘునందన్ రావు ను సన్మానించిన

**– దుబ్బాక రజక సంఘ0 సభ్యులు**



దుబ్బాక:జూలై09,(తెలంగాణ కెరటం): సిద్దిపేట జిల్లా దుబ్బాక పట్టణంలో మంగళవారం రోజున ఏర్పాటు చేసిన ఓటర్ మహాశాయుల కృతజ్ఞత సభకు ముఖ్య అతిథిగా మెదక్ ఎంపీ మధవనేని రఘునందన్ రావు పాల్గొన్నారు.అనంతరం రజక సంఘ0 సభ్యులు మెదక్ ఎంపీ గా గెలిచి మొదటి సరిగా దుబ్బాకకు వచ్చిన సందర్భంగా రజక సంఘ0 సభ్యులు మెదక్ ఎంపీ మధవనేని రఘునందన్ రావు కు గజమాలలు వేసి శాలువలతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో రజక సంఘ0 అధ్యక్షుడు కారమకంటి ఆంజనేయులు,ఉపాధ్యక్షుడు కారమకంటి వెంకటేష్, క్యాషియర్ కంచర్ల శ్రీనివాస్,సభ్యులు కంచర్ల స్వామి, కంచర్ల శివకుమార్, కారంకంటి రాజు,కంచర్ల ప్రవీణ్, కారంకంటి కనకయ్య, కంచర్ల లింగం, ఉల్లెంగల కృష్ణ,కారంకంటి హరీష్,కంచర్ల శ్రీనివాస్, కారంకంటి రవి, కారంకంటి రాము,కంచర్ల మణికంఠ, కంచర్ల ఆదర్శ్, దొడ్ల వేణు, ఉల్లెంగల బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఫుడ్ పాయిజన్ విషయంలో హాస్టల్ విద్యార్థులు, వార్డెన్, సిబ్బందిని అడిగి తెలుసుకున్న జిల్లా డిప్యూటీ డిఎంహెచ్వో అనిత.



తెలంగాణ కెరటం, ఉమ్మడి మెదక్ జిల్లా, ప్రధాన ప్రతినిధి జులై 9.: మెదక్ జిల్లా రామాయంపేట పట్టణంలోని మోడల్ స్కూల్ హాస్టల్ లో ఫుడ్ పాయిజన్ కావడంతో సుమారు20 మంది విద్యార్థులు అస్వస్థత కు గురైన విద్యార్ధులను జిల్లా డిప్యూటీ డి ఎం హెచ్ ఓ అనిత, సూపర్వైజర్ శ్రీనివాస్, డి ధర్మారం ఆరోగ్య కేంద్రం డాక్టర్ హరిప్రియ, సి హెచ్ ఓ లక్ష్మిలు రామాయంపేట ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందే విద్యార్థులను పరిశీలించారు. వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం కోమటిపల్లి బాలికల హాస్టల్ కు వెళ్లి ప్రిన్సిపాల్, టీచర్లు, హాస్టల్ వార్డెన్, వంట సిబ్బంది, విద్యార్థులను వివరాలు అడిగి తెలుసుకున్నట్లు చెప్పారు. ఫుడ్ పాయిజన్ కావడానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. హాస్టల్లో వంట మనుషులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం హాస్టల్లో మధ్యాహ్నం భోజనం విద్యార్థులతో కూర్చుండి అధికారులు భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో రామాయంపేట తహసిల్దార్ రజనీకుమారి, హాస్టల్ వార్డెన్, అధికారులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి వీడియో కాన్ఫరెన్స్.



తెలంగాణ కెరటం. ఉమ్మడి మెదక్ జిల్లా, ప్రధాన ప్రతినిధి జులై 9: వన మహోత్సవం,మహిళా శక్తి, అమ్మ ఆదర్శ పాఠశాల కింద చేపట్టిన పనులు,ధరణి, సీజనల్ వ్యాధుల నివారణకు చేపట్టాల్సిన చర్యలపై జిల్లాల కలెక్టర్లతో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి నిర్వహిస్తున్న వీడియో కాన్ఫరెన్స్ కుమెదక్ సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంనుండి హాజరైన జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, అదనపు రెవిన్యూ వెంకటేశ్వర్లు జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో పరిశుద్ధ కార్మికులను వెంటనే పునరుద్ధరించాలి.



తెలంగాణ కెరటం, ఉమ్మడి మెదక్ జిల్లా, ప్రధాన ప్రతినిధి జులై 9: ప్రభుత్వ పాఠశాలల్లో పారిశుద్ధ కార్మికులు లేకపోవడంతో హెడ్ మాస్టర్ లకు పాఠశాలల నిర్వహణ ఇబ్బందికరంగా తయారైంది. పాఠశాలల్లో విద్యార్థులకు బోధన పట్ల జాగ్రత్తలు తీసుకోవాలంటే హెడ్ మాస్టర్ కి పాఠశాల పరిశుభ్రత విషయంలో గతంలో మాదిరిగా ప్రభుత్వ పాఠశాలల్లో పారిశుద్ధ కార్మికులను వెంటనే పునరుద్ధరించాలని ప్రభుత్వాన్ని టి ఆర్ టి ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఐరన్ రవీందర్ గౌడ్ కోరారు.

## రోడ్డు ప్రమాదం జరిగిన బాధిత కుటుంబానికి డాక్టర్ మోహన్ నాయక్ ఆర్థిక సహాయం అందజేత.

తెలంగాణ కెరటం, ఉమ్మడి మెదక్ జిల్లా, ప్రధాన ప్రతినిధి జులై 9: మెదక్ జిల్లా రామాయంపేట పట్టణంలోని మున్సిపాలిటీ రెండవ వార్డ్ కోమటిపల్లి తాండ లావిడియా లాక్య కూతురికి రోడ్డు ప్రమాదం జరిగి, బాధపడుతున్న కుటుంబానికి స్థానిక డాక్టర్ మోహన్ నాయక్ 5000 రూపాయలు, కిరాణా సరుకులు, 50 కిలోల బియ్యం ఆర్థిక సహాయం అందజేశారు. వీరే కాకుండా సమస్యలతో బాధపడుతున్న ప్రతి ఒక్కరికి అండగా నిలిచారు. డాక్టర్ మోహన్ నాయక్, మాజీ వార్డ్ మెంబర్ సౌమ్య నాయక్, పెంట్యా నాయక్, కిషన్ నాయక్, శ్రీనివాస్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# భూ కబ్జాకు పాల్పడుతున్న వ్యక్తిపై కఠిన చర్యలు తీసుకోవాలి




తెలంగాణ కెరటం, జులై 09, మందమర్రి: స్థానిక కేకే ఓసి పక్కన ఉన్న సమాధుల స్థలాన్ని పవన్ కుమార్ అనే వ్యక్తి ట్రాక్టర్ తో దునించి సమాధులను తొలగిస్తూ కబ్జాకు పాల్పడుతున్నాడని ఆరోపిస్తూ అతనిపై చర్యలు తీసుకోవాలని మంగళవారం తాసిల్దార్ చంద్రశేఖరకు స్థానికుల వినతిపత్రం అందజేశారు

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 60 ఏళ్లుగా ఆ స్థలంలో శవాలకు అంతక్రియలు నిర్వహించడం సమాధులు కట్టడం జరిగిందని వారు పేర్కొన్నారు రోడ్డు పక్కన స్థలం కావడం ఇటీవల భూములకు రేట్లు పెరగడంతో పవన్ కుమార్ అనే వ్యక్తి ఈ భూమిని కబ్జా చేయాలని ప్రయత్నం చేస్తున్నాడని వారు పేర్కొన్నారు ఆ భూమి జోలికి రావద్దని అది స్మశాన వాటికకు స్థానికులు అందరు వినియోగించుకుంటున్నారని వారు పేర్కొన్నారు అతనిపై కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా అధికారులను పోలీసు యంత్రాంగాన్ని కోరారు. ఇప్పటికైనా పవన్ కుమార్ అస్సలాం వైపు చూడవద్దని ఒకవేళ ఆ స్థలంలోకి అతను వస్తే స్థానికుల చేతిలో శిక్ష తప్పదని వారు హెచ్చరించారు ఈ కార్యక్రమాలు స్థానికులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి.

**– అస్వస్థకు గురైన చిన్నారులను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంత రావు.**





తెలంగాణ కెరటం. ఉమ్మడి మెదక్ జిల్లా. ప్రధాన ప్రతినిధి జూలై 9: మెదక్ నియోజకవర్గం లోని రామాయంపేట మండల కేంద్రం లోని తెలంగాణ మోడల్ స్కూల్ విద్యార్థినులు ఆల్పాహారం తిని అవస్థకు గురైన చిన్నారులను మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంత రావ్ పరామర్శించారు. హాస్టల్లో ఫుడ్ పాయిజన్ కావడంతో ముగ్గురు విద్యార్థులు తీవ్ర అస్వస్థత కు గురయ్యా రు. సోమవారం ఉదయం టిఫిన్ తిన్న తర్వాత ముగ్గురు విద్యార్థినిలు అస్వస్థతకు గురయ్యారు. అనారోగ్య లక్షణాలున్నాయని అనుమానించిన 20 మంది విద్యార్థినిలను ట్రీట్మెంట్ కోసం రామాయంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వారిలో వాంతులతో అస్వస్థతకు గురైన శ్రీలత, శ్వేతాంజలి, అక్షయలను ఆసుపత్రిలో అడ్మిట్ చేసుకొని చికిత్స అందిస్తున్నారు. ఈ విషయం తెలుసుకున్న మెదక్ మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు హాస్పిటల్ చేరుకొని విద్యార్థినిలను పరామర్శించారు. మెరుగైన వైద్య చికిత్సలు అందించాలని డాక్టర్లకు ఆయన సూచించారు. మోడల్ స్కూల్ హాస్టల్ వార్డెన్ సిబ్బంది మరోసారి ఇలా జరగకుండా చూసుకోవాలని అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన సూచించారు. మరొకసారి ఇలా అయితే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

## బాల కార్మికుడిగా గుర్తించి బడిలో చేర్పించిన ఉపాధ్యాయులు



తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (జులై 9): నాగర్ కర్నూల్ జిల్లా అమ్రాబాద్ మండలం పి టి జి మన్ననూరు వారి ఆదేశాల మేరకు మంగళవారం పెద్దకొత్తపల్లి మండలం కొత్త యాపట్ల గ్రామానికి చెందిన నిమ్మల నరసింహ కుమారుడు నిమ్మల లింగస్వామి గత రెండు నెలలుగా గొర్రెల కాపరిగా కురువ పాండు వద్ద పనిచేస్తున్న విషయాన్ని తెలుసుకుని ఆ పిల్లవాడిని బాల కార్మికుడిగా గుర్తించి వారి గ్రామానికి వెళ్లి తీసుకువచ్చి అచ్చంపేట ఆశ్రమ పాఠశాలలో చేర్పించి స్కూల్ యూనిఫామ్, బూట్లు, పాఠ్యపుస్తకాలు ఆట వస్తువులు, నోటి పుస్తకాలు అందించే పాఠశాలలో చేర్పించడం జరిగిందని, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు యు మల్లేష్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏటీడీవో యాదమ్మ డిప్యూటీ డివో శేఖర్, టీఎస్ టి డబ్ల్యూ అసోసియేషన్ అధ్యక్షులు బయన్న, ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయులు మల్లేష్ ఉన్నారు

## విశ్వకర్మ యోజన అభ్యర్థులకు సర్టిఫికెట్లు పంపిణీ



తెలంగాణ కెరటం, జగిత్యాల ప్రతినిధి, జూలై,09 : మెట్పల్లి పట్టణంలోని కోదండ రామాలయ ప్రాంగణంలో ఐక్యూ మైండ్స్ ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో విశ్వకర్మ యోజన పథకం ద్వారా శిక్షణ పూర్తి చేసుకున్న 750 మందికి మంగళవారం సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు, మెట్పల్లి బిజెపి పట్టణ అధ్యక్షులు బొడ్ల రమేష్, జర్నలిస్టులు కతిరాజ్ శంకర్, వనతడుపుల నాగరాజు, చింతోజి రాధాకృష్ణ, విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రైతు సంఘం ఆధ్వర్యంలో వాసన సంస్థ సహకారంతో పోల్ ఇండియా టీం రైతులకు సమావేశం నిర్వహించారు.







తెలంగాణ కెరటం వికారాబాద్ జిల్లా క్రైమ్ ప్రతినిధి (జులై09): వికారాబాద్ జిల్లా: దౌల్తాబాద్ మండలం ఈర్లపల్లి గ్రామంలో గ్రామంలో ప్రకృతి వ్యవసాయంపై మండల రైతు సంఘం ఆధ్వర్యంలో వాసన సంస్థ సహకారంతో పోల్ ఇండియా టీం ఢిల్లీ వారు సమావేశము నిర్వహించారు. అందులో భాగంగా మొదటగా ఈర్లపల్లి గ్రామంలో దేశి విత్తన కేంద్రము మరియు కష్టమైరింగ్ సెంటరు ప్రారంభించారు మరియు బయో రిసోర్స్ సెంటర్ జీవ అమృతము తయారుచేయు కేంద్రము ను ప్రారంభించారు. ఆ తర్వాత రైతులతో సమావేశము నిర్వహించి వాసన సంస్థ పి ఓ యు అనిల్ కుమార్ మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయంలో పంటను పండించుకోవడం ద్వారా మన ఆరోగ్యానికి చాలా మంచిది రోగ నిరోధక శక్తి పెరుగుతుంది నవరా బియ్యం తినడం ద్వారా షుగరు బిపి మోకాళ్ళ నొప్పులు తగ్గును అని తెలియపరిచారు, ప్రకృతి వ్యవసాయంలో పండిస్తున్న రైతులతో చర్చించి వారి అభిప్రాయాన్ని ఇతరులకు తెలియపరచడం జరిగింది, సాయి రెడ్డి అనే రైతు ప్రకృతి వ్యవసాయంపై మాట్లాడుతూ మనము ఇప్పుడు అధిక రసాయనాలు వాడడం ద్వారా భూమిలో ఉన్న సూక్ష్మ పోషకాలు చనిపోతున్నాయి ఈ విధంగా చేయడం వల్ల మనము ముందు తరాలకు మంచి భూమిని అందివము అని తెలియపరిచాడు జీవామృతము వాడడం వల్ల వానపాముల సంఖ్య పెరిగి భూమిలో సారాన్ని పెంచుతాయి అని తెలియపరచాడు ఇప్పుడు మన దగ్గర దేశ రకాలకు వేసుకోవడానికి మినీ రైస్ మిల్అందుబాటులోనికి వస్తుందని తెలియపరిచాడు. ఆ తరువాత సాయి రెడ్డి పొలం దగ్గర నాటు కోళ్ల పెంపకం కేంద్రము ప్రారంభించారు, అక్కడి నుండి అంబరీష్ అనే రైతు దగ్గర పత్తిలో వైవిధ్య బారిత పంట క్షేత్రాన్ని సందర్శించారు. ఈకో పాం పండ్ లో చేపల పెంపకం సందర్శించారు. ఈ కార్యక్రమంలో వాసన సంస్థ (పిఓ) లక్ష్మణ్ మరియు (పి ఓ యు) అనిల్ కుమార్ మరియు( పిఓబి అనిల్) కుమార్ నుండి శ్వేత జయ హరి అర్జిత్ దినేష్ తేరి సంస్థ నుండి మనీష్ డబ్బులారై నుండి చివంగి ఆర్ ఆర్ ఏ నుండి చంద్రశేఖర్ మరియు మండల రైతు సంఘం అధ్యక్షులు వెంకటయ్య కార్యదర్శి పి వెంకటప్ప కోశాధికారి సి ఆశప్ప సిబ్బంది బుగ్గప్ప సీఈవో గోపాల్ %జజ% నరసింహులు సీసీ సాయప్ప సంజీవులు పాల్గొన్నారు

# సున్నపు రాళ్ల తండాలో ఘనంగా సీత్ల పండగ

- లంబాడీల మొదటి పండగ ...సీత్ల పండగ...
- ప్రకృతి ని పూజించే పండగ..
- లంబాడీలు వారి సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే పండుగ..
- ఏడుగురు దేవతలలో సీత్ల దేవి ఒకటి..



తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి: తెలంగాణ రాష్ట్రం(ప్రపంచం) అంతటా బంజారాలు(లంబాడీలు)ఘనంగా జరుపుకునే, ప్రకృతిని పూజించే పండగ వారి యొక్క మొదటి పండగ సిత్ల పండగ... సిత్ల పండగ ఉద్దేశం... పశు సంపదకు గాలికుంటు వ్యాది రాకుండ పశు సంపద బాగా వృద్ధి చెందాలని, వర్షాలు కురవాలని,పంటలు సమృద్ధిగా పండాలని, ప్రకృతి కరుణీంచాలని,తాండా ప్రజలందరినీ దేవత సల్లగా ఉండేలా దీవించాలనీ, పశువులకు ఎటువంటి రోగాలు రాకూడదనీ, ఎలాంటి దుష్టశక్తులు రాకుండా ఉండాలనీ తాండా వాసులు వారి పశువులను ఒకేచోట చేర్చి అందరూ కలిసి సీత్ల భవాని దేవతను పూజిస్తారు. తండా లో ఉన్న పశువులు, గొర్లు, మేకలు, కోళ్లు, పశుసంపద పెరగాలనీ, దూడలకు పాలు సరిపడేంత ఉండాలనీ, గడ్డి బాగా దొరకాలనీ, క్రూర మృగాల బారిన పడకుండా ఉండాలనీ, అటవీ సంపద తరగకూడదని మొక్కులు తీర్చుకుంటారు...

**సిత్ల పండగ జరిపే విధానం...**

సీత్ల భవాని పండుగ ప్రపంచం మొత్తంలో నివసిస్తున్న లంబాడీలు వారి సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే పండుగ. ఇటువంటి పండుగ తెలుగు పండుగల్లో లేదు. ఈ పండుగ బంజారా ఔన్నత్యాన్ని చాటుతుంది. ఈ పండుగ పంటపొలాలు సాగుచేసే ప్రారంభంలో ప్రారంభమవుతుంది. దీనిని ఆషాఢ మాసం లో ఒక మంగళవారం జరుపుతారు. ఇది ప్రతీ సంవత్సర మంగళవారం నాడే జరపడం ఆనవాయితే. ఇది లంబాడీల పండుగలలో మొదటిది. ఈ పండగలో భాగంగా తాండాల సరిహద్దుల్లోని పొలిమేర, కూడలి వద్ద సీత్ల భవానిని ప్రతిష్టిస్తారు. పురుషులంతా డప్పు వాయిద్యాలు వాయిస్తూ కోళ్లు,మేకలతో, మహిళలు, యువతులు బోనాలు ఎత్తుకుని నృత్యాలు చేసుకుంటూ అమ్మవారిని ప్రతిష్టించిన ప్రదేశానికి వెళ్తారు.

ఈ క్రమంలో అందరు కలిసి పాటలు పాడుతారు.



సీత్ల భవానీ దగ్గరకు వెళ్లి ప్రత్యేక పూజలు చేస్తారు. అమ్మవారికి నైవేద్యంగా గుగ్గిళ్లు (ఘుగ్రీ), పాయసం (లాప్సీ) సమర్పిస్తారు. కోళ్లు, మేకలు బలి ఇచ్చి వాటి పైనుంచి పశువులను దాటిస్తారు. అలా చేయడం వల్ల పిల్లలు ఆరోగ్యంగా ఉండాలని, పాడి పంటలు బాగా పండుతాయని బంజారా నమ్మకం...

**ఏడుగురు దేవతలు...ముందు భాగంలో లుకడ్యా...**

బంజారాల (లంబాడీల)ఏడుగురు దేవతలలో సీత్ల ఒకటి తాండాలో ఏ కార్యం జరిగినా పెళ్ళి, పుట్టుకలు, చావులు, పండుగలు అయినా సామూహికంగా తాండా పెద్ద నాయక్ ఆయన ఆధ్వర్యం జరిపుకుంటారు .వారి సంస్కృతి సాంప్రదాయం ప్రకారం వారు ఏడుగురు దేవతలను పూజిస్తారు.అందులో సీత్ల భవాని పండుగ ఊరి పొలిమేరలో పశు వులతో జరుపుకుంటారు. లంబాడీలు తరతరాలుగా ఏడుగురు దేవతలను కొలుస్తారు. దేవతల పేర్లు 1. మేరమ్మ, 2. త్వళ్జ, 3. సీత్ల, 4.అంబా భవానీ, 5. హింగ్ల, 6.ధ్వాళాంగర్, 7.కేంకాళీ. ఏడుగురు దేవతలతో పాటు ముందు భాగంలో "లూకడ్యా" దేవుని ప్రతిష్టించి పూజలు చేసి నైవేద్యాలు సమర్పిస్తారు

# కార్పొరేట్ ప్రైవేట్ కళాశాలలో ఫీజుల నియంత్రణ ఏది.

- అకాడమీల పేర్లతో ఇంటర్మీడియట్.
- అడ్మిషన్ పేరుతో ఫీజుల వసూల్ దందా.
- గుర్తింపు లేని కార్పొరేట్ ప్రైవేట్ కళాశాలలను. గుర్తించండి.
- ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మౌలిక సదుపాయాలు కల్పించాలి.
- ఏఐఎస్ఎఫ్ జిల్లా నేతలు.




తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (జులై 9): ప్రైవేట్ కార్పొరేట్ కళాశాలలో ఫీజుల నియంత్రణ కొరబడిందని అకాడమీ పేర్లతో ఇంటర్మీడియట్ అడ్మిషన్ ఫీజుల దందా నడుపుతున్నారని గుర్తింపు లేని కార్పొరేట్ ప్రైవేట్ కళాశాల గుర్తించాలని జిల్లా ఏఐఎస్ఎఫ్ అధ్యక్ష కార్యదర్శులు మధు గౌడ్ బలముల ప్రేమ్ కుమార్ మంగళవారం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలోని సిపిఐ లక్ష్మాచారి కార్యాలయంలో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రవేట్ కార్పొరేట్ కళాశాలలో ఫీజుల నియంత్రణ ఏది,గుర్తింపు లేని ప్రైవేట్ కార్పొరేట్ కళాశాలలు అడ్మిషన్ ముసుగులో ఫీజులు మోత మోగిస్తున్నాయని, గుర్తింపు లేని కళాశాలలు మరియు అకాడమీల పేర్లతో ఇంటర్మీడియట్ అడ్మిషన్లు చేస్తున్న అకాడమీలను గుర్తించి ఆ అకాడమీ లపై క్రిమినల్ కేసులు పెట్టాలని వారి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జిల్లా వ్యాప్తంగా. ఉన్న ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల యాజమాన్యాలు పర్మిషన్స్ లేకపోయినా అడ్మిషన్లు చేస్తూ కోట్ల రూపాయలను దండుకుంటున్నాయి. కొన్ని కళాశాలలో అడ్మిషన్లు అయిపోయాయని బోర్డు పెట్టడం బాధాకరమన్నారు. ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలు ఫీజులు మోతలు మోగిస్తున్న జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి చోద్యం చూస్తున్నారు తప్ప గుర్తింపు లేని కళాశాలలును గుర్తించి ఆ కళాశాలల పై చర్యలు తీసుకోవడంలో అలసత్వాన్ని ప్రదర్శిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. ప్రైవేట్ కార్పొరేట్ కళాశాలలు ను నియంత్రించడంలో ప్రభుత్వాలు గానీ ప్రభుత్వ అధికారులు గానీ దొంద వైఖరిని ప్రదర్శిస్తున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. విద్యను సంతలో సరుగ్గా మార్చేశాయి ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలు ఆయా విద్యా సంస్థలు మార్కెట్ కేంద్రాలుగా మార్కెట్ చేస్తూ విద్యను పూర్తిగా వ్యాపార పరం చేస్తున్న జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి ఆయా ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల కళాశాలపై చర్యలు తీసుకోకపోవడంలో ఆంతర్యం ఏమిటని ఆయన ప్రశ్నించారు. అడ్మిషన్స్ తీసుకుంటే డొనేషన్లు బుక్స్ కు సెపరేట్ యూనిఫామ్, సపరేట్ ఫీజులు, వసూలు దందా కీ పురి కోలుపుతున్నారు. అని అన్నారు ప్రైవేట్ కార్పొరేట్ కళాశాలలు ఈ జిల్లాలో పుట్టగొడుగుల పుట్టుకొస్తున్న కార్పొరేట్ విద్యాసంస్థల యాజమాన్యాలపై క్రిమినల్ కేసులు బనాయించి ఫీజుల నియంత్రణ చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ కళాశాలలో చదువుతున్న విద్యార్థులకు మౌలిక సదుపాయాలు కల్పించి విద్యార్థులసంఖ్యకునుగుణంగా మరుగుదొడ్లు, మూత్రశాలలు, మరియు సకాలంలో పాఠ్యపుస్తకాలు మరియు శిథిలా వస్థకు చేరుకున్న భవనాల స్థానంలో కొత్త భవనాలు నిర్మించాలని అఖిల భారత విద్యార్థి సమాఖ్య నాగర్ కర్నూల్ జిల్లా సమితి కోరుతుంది. లేనియెడల ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనకు పూనుకుంటామని ఆయన హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి మారేడు శివశంకర్ ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు నరేష్, జిల్లా నాయకులు ప్రకాష్, భూషణ్, సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# వైద్య సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండి మరింత సేవలు అందించాలి

- మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతమ్





మేడ్చల్ మల్కాజిగిరి/ జవహర్ నగర్, జులై 9 (తెలంగాణ కెరటం): ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో వైద్య సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండి మరింత సేవలు అందించాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతమ్ ఆదేశించారు. మంగళవారం రోజున జవహర్ నగర్ లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను తనిఖీ చేశారు. ఆయుష్ విభాగం, ఎమర్జెన్సీ అండ్ డ్రెస్సింగ్, ఇమ్యూ నైజేషన్ ,ఫార్మసీ, ఆపరేషన్ థియేటర్, ఇన్ పేషెంట్ రూమ్ లను కలియతిరిగారు. ఇన్ పేషెంట్ రూమ్ ను పరిశీలించి రిజిస్టర్లను తనిఖీ చేశారు, వైద్య అధికారులు కలెక్టర్ కు వివరించారు. వైద్యాధికారులు అందుబాటులో ఉండి ప్రజలకు మరింత వైద్య సేవలు అందించాలన్నారు. ఎంతమంది షుగర్, బిపి ఇతర వ్యాధులతో ఆరోగ్య కేంద్రానికి వస్తున్నారని డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు. ఎంతమందికి షుగర్ బిపి టాబ్లెట్స్ ఇస్తున్నారని, స్టాక్ ఎంత మేరకు అందుబాటులో ఉందని ఆరా తీశారు. అయిపోయిన వెంటనే మందులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఏఎన్ఎంలు ఆరోగ్య కేంద్రంలో ఉచితంగా బీపీ షుగర్ టాబ్లెట్లు ఇవ్వడం జరుగుతుందని ప్రజలకు తెలియపరిచేలా అవగాహన కల్పించాలన్నారు. ల్యాబ్ లో ఉన్న పరికరాలను వాటి పనితీరును వైద్య సిబ్బంది వివరించారు. ఆరోగ్య కేంద్రంలో కుటుంబ నియంత్ర ఆపరేషన్లు జరుగుతున్నాయా లేదా అని కలెక్టర్ ఆరా తీయడం జరిగింది. అన్ని సౌకర్యాలు అందుబాటులో ఉన్నందున కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు జరిపించేందుకు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు తెలిపారు. వర్షాకాలం నేపథ్యంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని కోరారు. పీహెచ్ సీలోనార్మల్ డెలివరీ పెంచాలని అన్నారు. బ్లడ్ టెస్ట్, షుగర్ టెస్ట్ లే కాకుండా మరికొన్ని టెస్ట్ లను చేయడానికి ల్యాబ్ లను ఏర్పాటు చేయాలని డిఎం అండ్ హెచ్వో ను కోరారు . మధ్యాహ్నం రెండు గంటల తర్వాత ఏహెచ్ మల్కాజ్గిరిలో అత్యవసర డెలివరీలు నిర్వహించాలని కలెక్టర్ వైద్యాధికారులను సూచించారు. అనంతరం జవహర్ నగర్ లో ఉన్న ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తనిఖీ చేశారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ద్వారా చేపడుతున్న నిర్మాణం పనులను అడిగి తెలుసుకున్నారు. 10వ తరగతి చదువుకునే విద్యార్థిని విద్యార్థులతో కలెక్టర్ ముచ్చటించారు. టెస్ట్ బుక్స్, నోట్ బుక్స్ ఇవ్వడం జరిగిందా అని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులను ఏఏ ఆటలంటే ఇష్టమని అడిగారు, విద్యార్థులు క్రికెట్ కబడ్డీ వాలీబాల్ అంటే ఇష్టమని కలెక్టర్కు తెలియజేశారు. విద్యార్థినీ విద్యార్థులకు మంచి చదువులు చదువుకొని తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకొని రావాలని పిల్లలకు హితబోధ చేశారు. డిజిటల్ బోర్డు ద్వారా విద్యా బోధన జరుగుతుందని ఉపాధ్యాయులు కలెక్టర్ కు వివరించారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే విద్యార్థిని విద్యార్థులకు ఆహ్లాదకరమైన వాతావరణంలో విద్యా బోధనలు అందించాలని ఉపాధ్యాయులను కోరారు. పాఠశాలల్లో డైనింగ్ హాల్ , త్రాగునీరు, వాష్ ఏరియా, లాంటి మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉండేలా చూడాలని సంబంధిత అధికారులకు సూచించారు. అనంతరం కలెక్టర్ జవహర్ నగర్ లోనీ ప్రభుత్వ భూములను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ శాంతి కోటేష్ గౌడ్, జిల్లా వైద్యాధికారి రఘునాథ స్వామి, జిల్లా విద్యాశాఖ అధికారి విజయకుమారి, డి డబ్ల్యుఓ కృష్ణారెడ్డి, ఎమ్మార్వో సుచరిత సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ సమక్షంలో తాజా మాజీ ఉపసర్పంచ్ చేరిక



తెలంగాణ కెరటం.- చందుర్తి: కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ సమక్షంలో చందుర్తి మండలం అనంతపల్లి గ్రామానికి చెందిన తాజా మాజీ ఉపసర్పంచ్ మెరుపుల పరుశురాం మంగళవారం బిజెపి పార్టీలోకి చేరారు. చందుర్తి మండల కేంద్రంలో సిసి రోడ్డు నిర్మాణానికి కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ శంకుస్థాపన కార్యక్రమానికి హాజరు కాగా పరుశురాం పార్టీలోకి చేరారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాజన్న సిరిసిల్ల జిల్లా శాఖ అధ్యక్షులు ప్రతాప రామకృష్ణ, చెన్నమనేని వికాస్ రావు, సిరికొండ శ్రీనివాస్, పొంచెట్టి రాకేష్,అనంతపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు ఐతం వంశీ నాయకులు రాజబాబు,ఐతం సాగర్,అక్షయ్,సేలంద్ర వేణు పోలె ప్రశాంత్,తదితరులు పాల్గొన్నారు




## డ్రగ్స్ మరియు గంజాయి వంటి మాదకద్రవ్యాల పై ఉక్కు పాదం మోపాలి.....



తెలంగాణా కెరటం :మెట్పల్లి ప్రతినిధి :జూలై 09: జగిత్యాల జిల్లా కేంద్రంలో డిస్టిక్ పోలీస్ ఆఫీసర్ ఐపీఎస్" అశోక్ కుమార్ "ని కలిసిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు సుప్రీంకోర్టు అడ్వకేట్ "కొమిరెడ్డి కారమ్ చంద్ "జిల్లా వ్యాప్తంగా డ్రగ్స్ మరియు గంజాయి వంటి మత్తు పదార్థాలను కూకటి వేళ్ళతో పెకిలించివేయాలని,మరియు డ్రగ్స్ కి బానిస అయినా, అమ్ముతున్న వ్యక్తులు ఎవరైనా సరే ఉపేక్షించవద్దని జగిత్యాల జిల్లాను డ్రగ్స్ రహిత జిల్లాగా మార్చాలని కోరారు యువత డ్రాక్స్కి బానిసై వారి అమూల్యమైన జీవితాన్ని నాశనం చేసుకుంటున్నారని యువత సన్మార్గంలో నడవాలని యువత తలుచుకుంటే ఏదైనా సాధించవచ్చని తెలిపారు ఎస్పీని కలిసిన వారిలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు మాజీ సెన్సార్ బోర్డు మెంబర్ కొమిరెడ్డి విజయ్ ఆజాద్ అడ్వొకేట్,సురభి అశోక్ మైనార్టీ, నాయకులు మహమ్మద్ రైసోద్దీన్, అడ్వొకేట్ బత్తుల దీక్షిత్, వంగ అశోక్ యాదవ్ ఎస్పీని కలిసిన వాళ్లలో ఉన్నారు .



# సోకాల్డ్ మేధావులెక్కడ?

-మొదటిపేజీ తరువాయి

ఆగ్రహం వ్యక్తం చేశారు. తొలి కేబిట్‌లోనే 25 వేల పోస్టులతో మెగా డీఎస్సీ అని ఇచ్చిన మాట తొమ్మిది నెలలు కావస్తోన్న ఏమైందంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కేటీఆర్ నిలదీశారు. లక్షలాది మంది డీఎస్సీ అభ్యర్థుల ఆక్రందన కాంగ్రెస్ సర్కారుకు వినపడటం లేదా అని నిలదీశారు.

నిరుద్యోగులను రెచ్చగొట్టి మీరు కొలువుదీరితే సరిపోతుందా? యువతకు కొలువులు అక్కర్లేదా ? అని కాంగ్రెస్ సర్కార్‌ను కడిగి పారేశారు. ఉస్మానియా విద్యార్థులన్నా.. అక్కడ నిరసనలు తెలుపుతున్న అభ్యర్థులన్నా సీఎంకు ఎందుకంతా కోపమో చెప్పాలన్నారు. గతంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉస్మానియా విద్యార్థులు అడ్డమీద కూలీల్లాంటి వారని%ా% తిన్నది అరిగేదాకా అరిచే బీరు బిర్యానీ బ్యాచ్ అని బద్నాం చేసిన విషయాన్ని ఈ సందర్భంగా కేటీఆర్ గుర్తు చేశారు. సిద్ధాంతం, ఆలోచన లేని ఆవారా టీమ్ అని వారి అవహేళన చేసిన మీరే%ా%అదే విద్యార్థులను రెచ్చగొట్టి అధికారంలోకి వచ్చారన్న సంగతి మర్చిపోవద్దన్నారు.

అధికారంలోకి రాగానే నేడు అదే ఉస్మానియా యూనివర్సిటీని రణరంగంగా మార్చి%ా% డీఎస్సీ అభ్యర్థులపై పోలీసులను ప్రయోగించి అణచివేస్తున్నారని మండిపడ్డారు. శాంతియుతంగా నిరసన తెలిపే హక్కును కూడా కాలరాస్తున్నారని%ా% వందల మందిని అన్యాయంగా అరెస్టు చేసి అక్రమ కేసులు పెడుతున్నారని కేటీఆర్ ఆవేదన వ్యక్తం



చేశారు. ఇదేనా ప్రజా పాలన అంటే అని ప్రశ్నించారు. ఉస్మానియా విశ్వవిద్యాలయం దేశ సరిహద్దుల్లో ఉందా? అక్కడికి అన్ని బలగాలను తెచ్చి ఎందుకంతా నిర్బంధాన్ని విధిస్తున్నారో అర్థం కావటం లేదన్నారు. మళ్లీ ఉస్మానియాలో ఉద్యమం నాటి పరిస్థితులను రేవంత్ రెడ్డి సర్కార్ తీసుకొస్తుందంటూ కేటీఆర్ ఫైర్ అయ్యారు. కాంగ్రెస్ చేతకానితనాన్ని ప్రశ్నించడమే వాళ్లు చేసిన నేరమా? ప్రచారంలో ఇచ్చిన హామీలు నెరవేర్చమని అడగడమే పాపమా? అని రేవంత్ సర్కార్ ను కేటీఆర్ నిలదీశారు.

ముఖ్యమంత్రిగా మీకు మోకా వస్తే.. డీఎస్సీ అభ్యర్థులకు ఇంత ధోకా చేస్తారని ఊహించలేదన్నారు. ఇప్పటికే మెగా డీఎస్సీ అని.. నిరుద్యోగ యువతను నిలువునా మోసం చేశారు. ఇప్పుడు ప్రిపరేషన్‌కు కూడా టైమ్ ఇవ్వకుండా.. వారి భవిష్యత్తుతో చెలగాటం ఆడటం ఎంత వరకు కరెక్ట్ అన్నారు. పరీక్షలు వాయిదా వేయాలంటూ డీఎస్సీ అభ్యర్థులు కోరుతుంటే వారి డిమాండ్‌ను పరిశీలించటంలో ఎందుకింత మొండి వైఖరో చెప్పాలన్నారు. న్యాయమైన డిమాండ్లను ఆడబిడ్డలు అడిగినంత మాత్రాన అర్థరాత్రి వరకు అక్రమంగా నిర్బంధిస్తారా? ఇదేనా మహిళలంటే.. ముఖ్యమంత్రికి ఉన్న గౌరవం అని కేటీఆర్ ప్రశ్నించారు. అధికారంలోకి రాగానే నోటిఫికేషన్లు.. అపాయింట్మెంట్ ఆర్డర్లు ఇస్తామన్నారు. ఇప్పుడు కనీసం సీఎం అపాయింట్మెంట్ కూడా నిరుద్యోగులకు ఎందుకు ఇవ్వడం లేదు. నిరుద్యోగులంతా ఈ ప్రభుత్వం వైఖరిని గమనించాలని కోరారు. పార్టీ ఫిరాయింపుల మీద ఉన్న దృష్టి.. పోరుబాట పట్టిన నిరుద్యోగులపై లేకపోవడంపై కాంగ్రెస్ సిగ్గుపడాలన్నారు కేటీఆర్.

### సోకాల్డ్ మేధావులెక్కడ?

ఇన్నాళ్లు కాంగ్రెస్ సర్కార్‌ను భుజాన మోసిన సోకాల్డ్ మేధావులు ఇప్పుడు ఎక్కడున్నారని%ా% ప్రశ్నించే గొంతులు ఎందుకు మూగబోయాయో చెప్పాలని కేటీఆర్ ప్రశ్నించారు. ఇప్పటికైనా డీఎస్సీ పరీక్షల వాయిదా, పోస్టుల పెంపు డిమాండ్లు నెరవేర్చాలి అని కేటీఆర్ డిమాండ్ చేశారు. డీఎస్సీ అభ్యర్థులకు న్యాయం జరిగే వరకు బీఆర్ఎస్ జెండా వారికి అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ప్రభుత్వం ఇలాగే మొండి వైఖరి ప్రదర్శిస్తే నిరుద్యోగులతో కలిసి మరో ఉద్యమాన్ని నిర్మిస్తామని హెచ్చరించారు.

# ఇక ప్రాజెక్ట్ పనులు ఆలస్యం కాకూడదు

-మొదటిపేజీ తరువాయి

గ్రీన్ ఛానల్ ద్వారా నిధుల విడుదలకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు. ప్రతి నెలా ప్రాజెక్టు పనుల్లో పురోగతిపై సమీక్ష నిర్వహించాలన్నారు. డిసెంబర్ 2025 నాటికి కల్వకుర్తి పనులు మొత్తం పూర్తి చేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. ఈ నెల 14 లేదా 15న ఇరిగేషన్ మంత్రితో సమీక్ష సమావేశం నిర్వహిస్తామని తెలిపారు. ఆ రోజు తుది అప్రూవల్ తీసుకోవాలని ఆదేశించారు. యుద్ధ ప్రాతిపదికన పనులు పూర్తి చేయాలని ఆదేశాలు జారీ చేశారు. జిల్లాలో సీఎం రేవంత్‌రెడ్డి ఈరోజు (మంగళవారం) పర్యటించారు. ఈ సందర్భంగా పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు. ఉమ్మడి జిల్లా ప్రజాప్రతినిధులు అధికారులతో కలిసి జిల్లా అభివృద్ధిపై సమీక్షా సమావేశం నిర్వహించారు. అలాగే సాగునీరు, విద్య, వైద్యం, పలు అంశాలపై చర్చించారు. ప్రతి నెల ప్రాజెక్ట్ పనులను సమీక్షిస్తానని స్పష్టం చేశారు. ఇక ప్రాజెక్ట్ పనులు ఆలస్యం కాకూడదని అన్నారు. మహబూబ్‌నగర్ కలెక్టరేట్‌లో అధికారులు, ప్రజాప్రతినిధులతో సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు. కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుపై అధికారులకు ముఖ్యమంత్రి కీలక ఆదేశాలు జారీ చేశారు. డిసెంబర్ 2025లోగా కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ పూర్తి చేయాల్సిందేనని స్పష్టం చేశారు. ఫీల్డ్ విజిట్ చేసి యాక్షన్ ప్లాన్ రూపొందించాలని ఆదేశించారు. గ్రీన్ ఛానెల్ ద్వారా నిధులు విడుదల చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని ప్రకటించారు. ప్రతీ నెలా ప్రాజెక్టు పనుల్లో పురోగతిపై సమీక్ష నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. యుద్ధ ప్రాతిపదికన పనులు పూర్తి చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు.

సీఎం ఆదేశాలతో పాలమూరు - రంగారెడ్డి ఎత్తిపోతల పథకం పనులు పరుగులు పెట్టనున్నాయి. కల్వకుర్తి ఎత్తిపోతల పథకంలో భాగంగా కొత్తగా రిజర్వాయర్ల నిర్మాణం చేపట్టనున్నారు. మహబూబ్ నగర్‌లో ఎన్.ఐ.టీ కోసం స్థానిక



ఎమ్మెల్యే.. యెన్నం శ్రీనివాసరెడ్డి పట్టుబడుతున్నారు. సాయంత్రం 6 గంటల వరకు సీఎం రేవంత్ రెడ్డి పర్యటన జిల్లాలో కొనసాగనున్నది. జిల్లాలో సీఎం పర్యటన బిజీ బిజీగా ఉండనున్నది.

### పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

జిల్లాలో మొత్తం 396.09 కోట్లతో అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభం

మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో రూ.353.66 కోట్లతో వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. పాలమూరు యూనివర్సిటీలో రూ.42.40 కోట్ల విలువైన వివిధ అభివృద్ధి పనులను ప్రారంభించారు. ఎంవీఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రూ.10 కోట్లతో నిర్మించబోయే బాలికల హాస్టల్ నిర్మాణానికి, దేవరకద్రలో రూ.6.10కోట్లతో ప్రభుత్వ డిగ్రీ కళాశాల నిర్మాణానికి, మహబూబ్‌నగర్ రూరల్‌లో రూ.3.25 కోట్లతో కేజీవీబీ భవన నిర్మాణానికి, గండీడ్‌లో రూ.6.20 కోట్లతో కేజీవీబీ భవన నిర్మాణానికి, పాలమూరు యూనివర్సిటీలో రూ.13.44 కోట్లతో ఎస్టీపీ, అకాడామిక్ బ్లాక్, గ్యాలరీ పనులకు, మహబూబ్ నగర్ మున్సిపాలిటీలో రూ.37.87 కోట్లతో సీసీ రోడ్లు, స్టోరేజ్ ట్యాంక్ పనులకు, రూ.276.80 కోట్లతో ఎస్టీపీ నిర్మాణానికి రేవంత్ రెడ్డి శంకుస్థాపనలు చేశారు. మహబూబ్‌నగర్ ఉమ్మడి జిల్లా ముఖ్య నాయకులతో కలెక్టరేట్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖాముఖి నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మంత్రులు జూపల్లి, ఉత్తమ్ కుమార్ రెడ్డి, దామోదర రాజనర్సింహ, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, చిన్నారెడ్డి, ఎంపీ మల్లు రవి, ఎమ్మెల్యేలు, ఇతర ముఖ్య నాయకులు హాజరయ్యారు

# గులాబీ కలిసొస్తున్న కాలం

-మొదటిపేజీ తరువాయి

వాళ్లు ఇక్కడ మళ్లీ పెత్తనం చేయడానికి వస్తున్నారనే అభిప్రాయమే కలుగుతుంది. ఆంధ్రావాళ్ల ఆధిపత్యాన్ని వదిలించుకున్నా ఇంకా వెంట పడుతుండటమేంటని ఇప్పటికే సోషల్ మీడియాలో పెద్దయెత్తున తెలంగాణ యువకులు కామెంట్స్ పెడుతున్నారు. మొన్న చంద్రబాబు ముఖ్యమంత్రి హోదాలో హైదరాబాద్ వచ్చిన సందర్భంగా పెద్ద పెద్ద హోర్డింగ్ లు, ఫ్లెక్సీలను ఏర్పాటు చేయడంపై అనేక మంది నేరుగానే అభ్యంతరం తెలిపారు. తెలంగాణ గడ్డ మీద మళ్లీ ఇదేందంటూ సోషల్ మీడియాలో పెద్దయెత్తున కామెంట్స్ వచ్చి పడ్డాయి. దీంతో ఆ ఫ్లెక్సీలను, హోర్డింగ్ లను వెంటనే కొందరు తొలగించడం కూడా అంతే స్పీడ్ గా జరిగింది. బండి సంజయ్ బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు... అదేవిధంగా బీఆర్ఎస్ నేతలు వెళ్లి టీడీపీ అధినేత చంద్రబాబును హైదరాబాద్ లో కలవడం కూడా రాజకీయంగా చర్చనీయాంశమైంది. బీఆర్ఎస్ నేతలు కాంగ్రెస్ లో చేరితే ఇప్పటి వరకూ పెద్దగా పట్టించుకోని వారు మాత్రం చంద్రబాబును కలసిన తర్వాత మాత్రం కొంత వ్యతిరేకంగా కామెంట్స్ పెడుతున్నారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ప్రకాశ్ గౌడ్, అరెకపూడి గాంధీతో పాటు మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే భాస్కరరావు కూడా చంద్రబాబును కలసిన వారిలో ఉన్నారు. మొన్నటి వరకూ దూరంగా ఉన్న ఎమ్మెల్యేలు ఇప్పుడు చంద్రబాబుకు దగ్గర కావడంతో ఒకింత బీఆర్ఎస్ కు ప్లస్ పాయింట్ అవుతుందన్న విశ్లేషణలు అయితే జోరుగా సాగుతున్నాయి. ఇప్పటికే కాంగ్రెస్ తో కలసి బీఆర్ఎస్ ను తెలంగాణలో ఇబ్బంది పెట్టడానికి చంద్రబాబు అడుగులు వేస్తున్నారన్న విమర్శల నేపథ్యంలో గులాబీ బాస్ కేసీఆర్ పై సానుభూతి




పెరిగే అవకాశాన్ని ఎంత మాత్రం కొట్టిపారేయలేం. 2018 ఎన్నికల్లోనూ కాంగ్రెస్ తో కలసి టీడీపీ పోటీ చేసినందునే అప్పట్లో కూటమి అధికారంలోకి రాలేకపోయిందని ఇప్పటికీ గాంధీ భవన్ లో నేతలు చెబుతుంటారు. మరోసారి తెలంగాణ రాజకీయాల్లో కాలు.. వేలు చంద్రబాబు పెడితే అది కేసీఆర్ కు సానుకూలంగా మారుతుందనడంలో ఎలాంటి సందేహం లేదంటున్నారు. సంక్షేమ పథకాలు, అభివృద్ధి కంటే.. రాష్ట్ర సెంటిమెంట్ నే ఎక్కువ మంది తీసుకుంటారు. అది జగన్ అయినా.. వైఎస్ షర్మిల అయినా.. చంద్రబాబు అయినా సరే... తెలంగాణలో వచ్చి ఇక్కడ రాజకీయాలు చేద్దామంటే కుదరదని నేరుగానే చెబుతున్నారు. చంద్రబాబు ఎఫెక్ట్ బీజేపీ పైనకూడా పడే అవకాశముందని అంటున్నారు. అంతే కాదు స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ కు కూడా నష్టం జరగుతుందన్న విశ్లేషణలు వినపడుతున్నాయి. మొత్తం మీద చంద్రబాబు అలా వచ్చి ఇలా కేసీఆర్ నెత్తిన పాలు పోసి వెళ్లారన్నది మాత్రం ఖచ్చితంగా చెబుతున్నారు కొందరు సీనియర్ నేతలు. మరి ఏం జరుగుతుందన్నది చూడా

## నేనొక్కడినే చేస్తానని చెప్పడం లేదు... కాంగ్రెస్ నేతల సహకారం తీసుకుంటాను!



కరీంనగర్ నియోజకవర్గ అభివృద్ధి తానొక్కడినే చేస్తానని చెప్పడం లేదని... కాంగ్రెస్ నేతలు, స్థానిక ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, మంత్రి పొన్నం ప్రభాకర్, తన లోక్ సభ నియోజకవర్గంలోని అందరు ఎమ్మెల్యేల సహకారంతో ముందుకు సాగుతానని కేంద్రమంత్రి బండి సంజయ్ అన్నారు. ఎన్నికలు పూర్తయ్యాయని... రాజకీయ విమర్శలు చేసుకునే సమయం అయిపోయిందన్నారు. వేములవాడ నియోజకవర్గంలో తనను గెలిపించినందుకు ఆయన కృతజ్ఞత సభను నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... అందరి సహకారంతోనే అభివృద్ధి పనులు సాధ్యమవుతాయన్నారు.

తాను కేవలం పేరు కోసం పాకులాడే వ్యక్తిని కాదన్నారు. ఇప్పుడు రాజకీయాలు చేయవద్దని... రాష్ట్రమైనా, కేంద్రమైనా ఇప్పుడు అభివృద్ధి గురించి మాత్రమే ఆలోచించాలని సూచించారు. ఏ పదవి వచ్చినా తనకు గర్వం, అహంకారం ఉండవన్నారు. తనకు వచ్చిన పదవిని ఒక గొప్ప బాధ్యతగా తాను భావిస్తానన్నారు. కొండగట్టును, వేములవాడను కచ్చితంగా అభివృద్ధి చేస్తానన్నారు. కొండగట్టు అంజన్న, వేములవాడ రాజన్న... వీరు కోరిన కోర్కెలు తీర్చే దేవుళ్లని... పక్క రాష్ట్రాల నుంచి కూడా ఇక్కడకు వస్తారని పేర్కొన్నారు. ఆలయం అభివృద్ధికి కేంద్రమంత్రి హామీ ఇచ్చారన్నారు. తాను ఎప్పుడూ పేరు కోసం పాకులాడే వ్యక్తిని కాదన్నారు. ఇతర పార్టీల సహకారం కూడా తీసుకుంటానని.. కానీ తానొక్కడినే చేస్తానని ఎప్పుడూ చెప్పడం లేదన్నారు. మనం చేసిన పనిని ప్రజలు గుర్తించాలని మంత్రి అన్నారు. తాను ఎన్నో ఆటుపోట్లు ఎదుర్కొని వచ్చిన వ్యక్తినన్నారు. అన్ని పార్టీల నాయకులకు ఓ విజ్ఞప్తి చేస్తున్నానని... అందరం కలిసి ఉందామని, కలిసే ముందుకు సాగుదామని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో, కేంద్రంలో అధికారం కోసమో... ఎన్నికల్లో గెలవడం కోసమో... అధినాయకత్వం మన్నన పొందేందుకో... మనం పని చేయకూడదన్నారు. మనల్ని గెలిపించిన ప్రజలకు మనం సేవ చేయాలన్నారు.

## హామీలను ఎప్పటి నుంచి అమలు చేస్తారో చెప్పాలి

-మొదటిపేజీ తరువాయి




రూ.4 వేల పెన్షన్ ఎప్పటి నుంచి ఇస్తారో చెప్పాలని నిలదీశారు. కల్యాణలక్ష్మి కింద రూ.1 లక్షతో పాటు తులం బంగారం ఇస్తామని కూడా చెప్పారని... కానీ ఇంతవరకు ఇచ్చింది లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. మహిళలకు ఉచిత ప్రయాణం కల్పించి... బస్సులను తగ్గించారని ఆరోపించారు. తెలంగాణలో మహిళలకు ఇచ్చిన ఏ హామీని నెరవేర్చలేదని... అందుకే వారి తరఫున ప్రశ్నించే బాధ్యతను తాము తీసుకున్నామన్నారు. హామీల అమలు కోసం ముఖ్యమంత్రిపై ఒత్తిడి తెస్తామని వ్యాఖ్యానించారు. కర్ణాటకలో కూడా కాంగ్రెస్ ప్రభుత్వం హామీలను పక్కన పెట్టేసిందని విమర్శించారు. తెలంగాణలో ఆర్ఆర్ ట్యాక్స్ విధించి... రాహుల్ గాంధీ పర్యటనల కోసం ఆ పన్నులు ఉపయోగిస్తున్నారని ఆరోపించారు. ఇచ్చిన హామీలను ఎప్పటి నుంచి అమలు చేస్తారో చెప్పాలన్నారు. అసలు పథకాల పేరుతో తెస్తోన్న అప్పులను ఏం చేస్తున్నారు? అని ప్రశ్నించారు. మహిళలపై ముఖ్యమంత్రికి ఏమాత్రం గౌరవం ఉన్నా బెల్ట్ దుకాణాలు మూసేయించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రం ఏర్పడి పదేళ్లైనా కొత్త రేషన్ కార్డులు ఇవ్వలేదని గుర్తు చేశారు. దీంతో మహిళలు గ్యాస్ కనెక్షన్లు తీసుకోలేని పరిస్థితి ఏర్పడిందన్నారు. కొత్త రేషన్ కార్డులు ఇస్తే ప్రభుత్వానికి వచ్చే నష్టమేమిటని ప్రశ్నించారు. తెల్ల రేషన్ కార్డు వున్న ప్రతి ఒక్కరికి కేంద్రంలోని మోదీ ప్రభుత్వమే బియ్యం ఇస్తోందన్నారు.

## ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్‌ను ప్రారంభించిన మంత్రి సీతక్క



**ములుగు :** గ్రామీణ మహిళలను పారిశ్రామికవేత్తలుగా ఎదగాలని, వారికి కావాల్సిన ప్రోత్సాహకాలు ప్రభుత్వం అందిస్తుందని పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క తెలిపారు. మంగళవారం ములుగు జిల్లా కలెక్టరేట్ కార్యాలయ ఆవరణంలో ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ములుగు జిల్లాలో కలెక్టరేట్, ఏరియా హాస్పిటల్, ఐటీడీఏ, రామప్ప దేవాలయం ఆవరణలో మొత్తం నాలుగు ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్లు ఏర్పాటు చేస్తామన్నారు. అందులో భాగంగా కలెక్టరేట్ కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన జిల్లాలో మొదటి ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ను ప్రారంభించామని పేర్కొన్నారు. రద్దీ ఎక్కువగా ఉండే ప్రాంతాలలో ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ లను ప్రారంభిస్తామని చెప్పారు. వివిధ రకాల ఆహార పదార్థాలతో క్యాంటీన్లు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. మహిళా శక్తి క్యాంటీన్ లలో ఆహారం అమ్మ చేతి వంటల ఉండాలని, నాణ్యతకు ప్రాధాన్యత ఇవ్వాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీ పోరిక బలరాం నాయక్, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్, అదనపు కలెక్టర్లు పి. శ్రీజ, మహేందర్ జి, డీఆర్డీవో శ్రీనివాస్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## సీతారామ ప్రాజెక్టు కాలువ పనులను వేగవంతం చేయాలి : మంత్రి తుమ్మల



**హైదరాబాద్ :** సీతారామ ప్రాజెక్టు కాలువల నిర్మాణ పనులను వేగవంతం చేయాలని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధికారులను ఆదేశించారు. నాణ్యతా ప్రమాణాల్లో ఎక్కడా రాజీ పడవద్దని సూచించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అన్నపురెడ్డిపల్లి మండలంలో మంగళవారం పర్యటించిన ఆయన.. గుంపెన గ్రామ శివారులో జాతీయ రహదారిపై నిర్మిస్తున్న సీతారామ ప్రాజెక్టు కాలువ వంతెన, కాలువ నిర్మాణ పనుల ను భద్రాద్రి కలెక్టర్ జితేశ్ వి పాటిల్, అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణతో కలిసి పరిశీలించారు. ప్రాజెక్టు కాలువ నిర్మాణ పనుల పురోగతి గురించి అధికారులను అడిగి తెలుసుకొన్నారు. అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ.. సీతారామ ప్రాజెక్టు కాలువ నిర్మాణ పనుల్లో నాణ్యత ప్రమాణాలను పాటించాలని సూచించారు. పనులను వేగవంతంగా చేప ట్టేలా అధికారులు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. కాలువ నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయా లని సూచించారు. ఈ కార్యక్రమంలో సీతారామ ప్రాజెక్టు సీఈ ఏ.శ్రీనివాస్‌రెడ్డి, ఎస్ఈ ఎస్.శ్రీనివాస్‌రెడ్డి, ఈఈ అర్జున్, డీఈఈ భాస్కర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

Edited, Printed Published & Owned by **KUKKLA RAJU**, Printed at: **VARNITHA PRINTING PRESS**, 6 49/99, BEEDI WORKS COLONY, ADLOOR, KAMAREDDY DISTRICT 503111. TELANGANA STATE, Published at 3 22/76, ANNARAM VILLAGE, RAMAREDDY MANDAL, KAMAREDDY DISTRICT 503144, TELANGANA STATE, EDITOR: **KUKKLA RAJU**. **RNI NO TELTEL/2022/82307** Cell: 9032191112 **Email:** telanganakeratamnewspaper@gmail.com https://telanganakeratam.net